వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 24, ఫిబ్రవరి, 2023 16 పేజీలు



## బిఆర్ఎస్ వైపే పొత్తుల అడుగులు



సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని 16లో..

# సంక్షేమ పథకాలకు కేరాఫ్ తెలంగాణ



2 లో..

- కేసిఆర్ మూడోసారి సీఎం అయితేనే తెలంగాణ మరింత అభివృద్ధి
- ప్రధాని మోది తెలంగాణ పట్ల వివక్ష చూపుతున్నారు
- ఒక్కసారి ఛాన్స్ అన్న వారికి బుద్ధి చెప్పాలి
- బహిరంగ సభలో తెలంగాణ మంత్రి కేటిఆర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:
సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాలు ముందుకు వస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో గురువారం జరిగిన పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన అనంతరం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.

## ప్రీతి ఆరోగ్య పరిస్థితి విషమం

- ఎక్మో సపోర్ట్ ద్వారా చికిత్స
- బ్రెయిన్ డ్యామేజ్ అయినట్లు వైద్యుల ప్రకటన
- ఆత్మహత్యాయత్నం ఘటనపై కమిటీ ఏర్పాటు
- పోలీసుల అదుపులో నిందితుడు సైఫ్
- ఏసీపి నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:
సీనియర్ విద్యార్ధుల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వరంగల్ జిల్లా కేఎంసీ మెడికో పీజీ యూనివర్శిటీ విద్యార్థిని ప్రీతి ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా మారింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. ప్రీతి ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్ వైద్యులు తాజా బులిటెన్ విడుదల చేశారు.
వివరాలు మెయిన్‌లో

## అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపర్చాలి

జిల్లా కలెక్టర్ కె.శశాంక



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..

## పునరావాసం ఏర్పాట్లకోసం స్థలపరిశీలన



16లో..

రఘునాథపల్లి, ఫిబ్రవరి23ప్రభాతవార్త : అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు కింద గతంలో భూములు కోల్పోయిన ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద కాలనీ పునఃనిర్మాణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో వెంటనే రంగంలోకి దిగిన జిల్లా అధికారులు గురువారం మండలంలోని చర్లతండాకు జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి

## గిరి వికాస్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి : పీఓ



16లో..

ఏటూర్‌నాగారం,ప్రభాతవార్త: గిరి వికాస్ దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. గురువారం స్థానిక ఐటీడిఏ కార్యాలయంలో పీఓ అంకిత్ గిరి వికాస్ పథకం అమలుపై పూర్వ వరంగల్ జిల్లా డీఆర్‌డిఎ అధనపు ప్రాజెక్టు డైరెక్టర్‌లు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు మరియు డివిజనల్ ఇంజనీర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

# సంక్షేమ పథకాలకు కేరాఫ్ తెలంగాణ

**కేసీఆర్ మూడోసారి సీఎం అయితేనే తెలంగాణ మరింత అభివృద్ధి**

**ప్రధాని మోది తెలంగాణ పట్ల వివక్ష చూపుతున్నారు**

**ఒక్కసారి ఛాన్స్ అన్న వారికి బుద్ధి చెప్పాలి**

**బహిరంగ సభలో తెలంగాణ మంత్రి కేటీఆర్**

(మొదటి పేజీ తరువాయి..)

కేటీఆర్ బహిరంగ సభకు నియోజక వర్గంకు చెందిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అద్యక్షతన జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడారు. దేశంలో 75 ఏళ్ల పాటు 10 సార్లు అధికారంలో కొనసాగిన కాంగ్రేస్ ప్రభుత్వం దేశ ప్రజలకు కనీస సదూపాయాలు కల్పించటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్యుత్ కోత, రైతుల వెతలు, కార్మికుల కష్టాలు ఇలా అనేక సమస్యలతో దేశ ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 9 ఏళ్లలో సాధించామని, నేడు ఒక్క చాన్స్ ఇవ్వాలంటూ ఓ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలను బతిమిలాడటం జరుగుతుందని అన్నారు. మనం చేసే అభివృద్ధి మనకు పట్టం కడుతుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అధికారంలోకి వచ్చిన కేసిఆర్ సర్కార్ అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించినందున మూడో సారి సైతం గెలిపించటానికి నాలుగు కోట్ల మంది ముందుకు వస్తున్నారని అన్నారు. ఒకడు ప్రగతి భవనం కూల్చుతామని, మరొకడు సెక్రటేరియట్ పేల్చుతామని అంటూన్నారే తప్ప రాష్ట్ర ప్రజల అభివృద్ధి వారికి పట్టడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పక్కన గల మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలు ఇక్కడ జరిగే అభివృద్ధిని చూసి తెలంగాణ రాష్ట్రంలో కలవాలని కోరుతున్నారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్ల పాలనలో 67 లక్షల రైతు కుటుంబాలకు 65 వేల కోట్ల రైతుబంధు, 44 లక్షల మందికి పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మి పథకం కింద 8 వేల కోట్లు, 14 లక్షల మందికి కేసిఆర్ కిట్లు, ప్రభుత్వ శాఖలలో 95 శాతం రిజర్వేషన్‌లను అమలు చేసి 2 లక్షల 25 వేల మందికి ఉద్యోగ అవకాశం కల్పించటం జరిగిందని అన్నారు. గొల్లకురుమలు, ముదిరాజ్, బ్రహ్మాపుత్రులు, నాయిబ్రహ్మాణులు, రజకులు, ఇలా అనేక కుల సంఘాల కోసం ప్రత్యేక పథకాలను అమలు చేసి ప్రతి ఇంటికి పెద్దన్నగా ఉన్న కేసిఆర్‌పై కొందరు విమర్శలు చేయటం సరికాదన్నారు. 12 మంది కాంగ్రేస్ ఎంఎల్ఏలు రాజ్యాంగ బద్ధంగా టిఆర్ఎస్ పార్టీలో విలీనం కాగా కొంత మంది ఇప్పటికి రాద్దాంతం చేయటం ఎంత వరకు సమంజసమని, రాజస్థాన్‌లో జరిగితే ఎందుకు ప్రశ్నించటం లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సహకరించటం జరిగిందని, భూపాలపల్లి నియోజక వర్గం అభివృద్ధి దిశగా పయనించుటకు తమ వంతు సహకారం ఇస్తామని వెల్లడించారు. రూ. 135 కోట్లతో భూపాలపల్లి పట్టణంకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులను విడుదల చేయటం జరుగుతుందని, అదే విధంగా ఇంజనీరింగ్ కాలేజితో పాటు పలు అభివృద్ధి పనుల కోసం ఎంఎల్ఏ అడిగిన నిధులను విడుదల చేసేందుకు ఆయా శాఖలు సిద్ధంగా ఉన్నాయని ప్రకటించారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన సిరికొండ మదుసూదనాచారికి పార్టీలో ప్రాధాన్యత ఉందని, అందుకే ఎంఎల్‌సి ఇచ్చి గౌరవించటం జరుగుతుందని, సీఎం కేసిఆర్‌కు ఎవరికి ఎప్పుడు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వాలో తెలుసని అన్నారు. సింగరేణి కార్మికులకు గత ఏడాది 30 శాతం లాభాల వాటాను ఇవ్వటం జరిగిందని, సింగరేణి పరిశ్రమను ప్రవేట్ పరం చేస్తే అడ్డుకుంటామని, అవసరమైతే సకల జనుల సమ్మె చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి పసునూటి దయాకర్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, రెడ్‌కో చైర్మన్ సతీష్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, జిల్లా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నియోజక వర్గంకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.










# బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ, విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఐడీఓసీలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఫైళ్ళ నిర్వహణ, పాత రికార్డులపై చర్యలు, ఈ ఆఫీస్, పాత కార్యాలయాల ఖాళీ, కార్యాలయాల భవన సముదాయ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... అధికారులు, సిబ్బంది సమయపాలన చేయాలని, కార్యాలయానికి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజనం ఇతరత్రా అని కార్యాలయం విడిచి వెళ్ళుట చేయరాదని అన్నారు. జిల్లా అధికారులు, వారి వారి సిబ్బందితో సమావేశమై ఈ విషయమై సిబ్బందికి సూచనలు చేయాలని, అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు. అనంతరం కార్యాలయ ఫైళ్ళ నిర్వహణ ఈ ఆఫీస్ ద్వారా చేపట్టాలని, కాగిత రహిత ఫైళ్ళతో భద్రతనే కాక, రికార్డు మార్పు చేయడానికి ఆస్కారం ఉండదని ఆయన అన్నారు. కొన్ని శాఖల వారు కలెక్టరేట్‌కి సమర్పించే ఫైళ్ళు ఈ ఆఫీస్ ద్వారా మిగతా ఫైళ్ళు మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారని, ఇలా కాక, అన్ని ఫైళ్ళు ఈ ఆపీస్ ద్వారానే చేపట్టలని ఆయన తెలిపారు. పాత ఫైళ్ళ నిర్వహణ విషయంలో ఫైళ్ళ విషయాన్ని బట్టి ఎల్డిస్, డీడీస్, ఆర్డిస్‌గా విభజించి సమయానుసారం భద్రత, ఖండనంనకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. స్వంత భవనాలు కలిగిన కార్యాలయాలు, ఐడీఓసీకి తరలిన నేపథ్యంలో వారి పాత భవనాలు, ఇతర కార్యాలయాలకు కేటాయింపు చేసినందునందున ఆయా కార్యాలయాల్లో, పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. అంతకు ముందు కలెక్టర్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల పర్యవేక్షకులు,సిబ్బందితో సమావేశమై విభాగాల వారీగా రన్నింగ్ ఫైళ్ళు, రికార్డు రూంలో భద్రపరచిన ఫైళ్ళ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాల విభజనకు పూర్వం ఉన్న ఫైళ్ళు, జిల్లాల విభజన జరిగినందున ఏ జిల్లాకు సంబంధించిన ఫైళ్ళను ఆయా జిల్లాలకు పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. మంచి భవనం, కంప్యూటర్లు, సదుపాయాలు కల్పించినందున విధులు మెరుగ్గా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి, ఆర్ శిరీష, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ వివిధ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం

**- జిల్లాలో పరీక్ష రాయనున్న 12,490 మంది విద్యార్థులు**

**- టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23 – ప్రభాతవార్త:**

పదవ తరగతిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం విద్యాశాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ పదవ తరగతి పరీక్షలు, మన ఊరు మన బడి, తొలిమెట్టు కార్యక్రమాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 12,490 మంది విద్యార్థులు పరీక్షకు హారవుతున్నారని, వీరిలో 6074 మంది బాలురు, 6416 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 71 కేంద్రాలను ఏర్పాటు చేశామని, సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమం గురించి మాట్లాడుతూ... జిల్లాలో ఎంపిక చేసిన 46 మోడల్ పాఠశాలల్లో ప్రారంభించామన్నారు.

29 పూర్తిస్థాయిలో అయ్యాయని, ఈ పనులు పురోగతిలో ఉన్నాయని, 2 పనులు ప్రారంభించాల్సి ఉన్నట్లు చెప్పారు. 13 పాఠశాలల్లో రంగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 5 పాఠశాలలకు డ్యూయల్ డెస్కులు వచ్చినట్లు చెప్పారు. 16 పాఠశాలల్లో చెక్ బోర్డులు ఏర్పాటు చేశామని, 24 పాఠశాలలకు రావాల్సి ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరీక్షల సహాయ సంచాలకులు మాధవరావు, అకడమిక్ కో ఆరినడనేటర్ నాగరాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణలో కేసిఆర్ అవినీతి పాలన సాగుతోంది

**-మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి**

**భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :**

భద్రాచలం భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండలం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 11వేల శక్తి కేంద్రాల్లో జరుగుతున్న స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో భాగంగా పట్టణంలోని రెవెన్యూ కాలనీలో శక్తి కేంద్ర ఇన్చార్జి ముత్యాల శ్రీనివాసరావు అధ్యక్షతన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆరాచక పరిపాలన సాగుతుందని, అవినీతి పరిపాలన సాగుతుందని, కమిషన్ల పేరుతో ప్రాజెక్టు కట్టి లక్షల కోట్లు




దోచుకున్నారని, కుటుంబ పాలన సాగుతుందని, కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని ప్రజల ఆరోగ్యం కొరకు ఆరోగ్య భీమా పథకాలను తీసుకొచ్చిందని ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధానమంత్రి సురక్ష భీమా పథకం అటల్ పెన్షన్ పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీహరి, సూరత్, సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదరిశ పీసీ.కేశవ్, బీజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు అన్న నరేష్; గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుర్రుముచ్చు జయరాజు, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, దొంతు నాగమణి, పోలింగ్ బూత్ అధ్యక్షులు నారాయణ, లంక విమల, ఝాన్సీ, బిఎస్.నారాయణ, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ఎస్ఎల్ఎన్ శర్మ, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి, లక్ష్మణ్, గోపి, అరుణ్, ఆశిక్, ఓ.సాయి, మణికంఠ పాల్గొన్నారు.

# కొడుకును హతమార్చిన తండ్రి..!

### - అనంతరం తండ్రి ఆత్మహత్యాయత్నం

నేరాలు-దారుణాలు







**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి23ప్రభాతవార్త :**
కొడుకును హతమార్చి అనంతరం తండ్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామ పరిధిలోని గిద్దె బండ తండా సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన మారపాక రాజయ్య అనే రైతుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, భార్యఉన్నారు. పెద్ద కుమారుడు మారపాక భిక్షపతి వరంగల్‌లో ఉంటుండగా రెండవ కుమారుడు ప్రవీణ్ ఆర్మీలో పనిచేస్తూ సెలవులపై తాటికొండ గ్రామానికి వచ్చి బుధవారం హన్మకొండలోని మిత్రుని ఇంటికి వెళ్లాడు. చిన్నకుమారుడు నవీన్ వికలాంగుడు, అవివాహితుడు. చిన్నకుమారుడు నవీన్ (28) తనకు వివాహం చేయాలంటూ తలిదండ్రులను అసభ్యకరంగా దుర్భాషలాడుతూ 29గుంటల భూమిని తన పేరుమీద రాయాలంటూ గత నాలుగు సంవత్సరాలుగా తల్లి దండ్రులను వేధిస్తున్నాడని తెలిపారు. విసిగిపోయిన తండ్రి రాజయ్య గురువారం తమ వ్యవసాయ క్షేత్రం వద్ద ఇదే మన భూమి అని నవీన్‌కు హద్దులు చూపించాడని తెలిపారు. నవీన్ పారతో పొలం పనులలో నిమగ్నమై ఉన్న క్రమంలో రాజయ్య గడ్డపారతో నవీన్ తలపై బలంగా కొట్టగా నవీన్ అక్కడికక్కడే రక్తపు మడుగులో పడిపోయాడని తెలిపారు.

**- తండ్రి రాజయ్య ఆత్మహత్యాయత్నం..:**
కొడుకు నవీన్ మృతిచెందాడని అనుకుని తండ్రి రాజయ్య స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపిస్తు పురుగుల మందుతాగి వస్తున్న రాజయ్యను గమనించిన పోలీసులు వెంటనే స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం 108ద్వారా ఎంజిఎంకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. తండ్రి రాజయ్య ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఏసీపీ రఘుచందర్, రఘునాథపల్లి సీఐ, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ సంతోష్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని రక్తపు మడుగులో పడి ఉన్న నవీన్‌ను పోలీసులు తమ వాహనంలో మెరుగైన చికిత్సకోసం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ నవీనన మృతిచెందాడు. రాజయ్య పెద్దకుమారుడు భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజయ్యపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి



**బచ్చన్నపేట, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**
మత్స్యకారుల ఆర్థికాభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఉమ్మడి వరంగల్‌జిల్లా మత్స్య కార సహకార సంఘం అధ్యక్షుడు బుస్సా మల్లేశం, జడ్పీటీసీ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య అన్నారు. మండలకేంద్రంలోని గ్రామశివారులోని గుడిచెరువులో గురువారం గ్రామ ముదిరాజ్ మత్స్య కార్మికులకు వృత్తినైపుణ్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి బి.నాగులు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని ఇటుకాలపల్లి, మన్‌సాన్‌పల్లి, బచ్చన్నపేట గ్రామాలకు చెందిన 55మంది ముదిరాజ్‌లకు చెందిన మత్స్యకార్మికులకు వృత్తినైపుణ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో నైపుణ్యం ప్రదర్శించిన వారికి మత్స్యపారిశ్రామిక సహకా సొసైటీలో సభ్యులుగా చేరుస్తామని ఏడీ తెలిపారు. పరీక్షలలో నెగ్గని వారికి మరోసారి అవకాశం ఉంటుందని తెలిపారు. చేపల వృత్తిపై ఆధారపడిన ముదిరాజ్‌కుటుంబాలకు ప్రతీ ఒక్కరికి సభ్యత్వం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. చెరువు శిఖం ఉండి సభ్యత్వాలకు అవకాశం ఉంటే వెంటనే వృత్తినైపుణ్య పరీక్షలు నిర్వహించి మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీలో సభ్యులు చేర్చాలని కోరారు. 18ఏళ్లు నిండిన ప్రతీ ముదిరాజ్ మత్స్యకారునికి గ్రామగ్రామాన సభ్యత్వం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోఆపరేటివ్ అధికారి ధరావత్ పాచ్యానాయక్, మత్స్యశాఖ సిబ్బంది వెంకటేశ్వర్లు, పూర్ణచందరన, ఉమ్మడి జిల్లా సొసైటీ మాజీ డైరెక్టర్ పారుపల్లి నర్సింహాలు, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు వొద్ది వెంకటయ్య, సొసైటీ నాయకులు పాల్గొన్నారు.

## దబ్బగుంటపల్లిలో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**
మండలంలోని దబ్బగుంటపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నం మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కష్టపడి చదువుకుని పాఠశాలకు ఉపాధ్యాయులకు, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచిపేరు తీసుకరావాలన్నారు. ఛాత్రో ఉపాధ్యాయులుగా అరవింద్, అక్షయ, అక్షిత, శ్రావణ్, రాంచరణ్‌లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం గొట్టె కనకయ్య, రఘుమూర్తి, ప్రవీణ్,రజిత, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి పండుగ



**బచ్చన్నపేట, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**
మండలంలోని కొన్నె గ్రామంలో ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి పండుగలో భాగంగా కార్యక్రమాలు పుట్టబంగారం తేవడం, గంగతెప్పకి వెళ్లడం, గటపుకుండ, పెద్దమ్మతల్లికి బోనాలు అనంతరం పెద్దమ్మ పెద్దరాజు కళ్యాణం, పెద్దమ్మ కథచెప్పడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, ముదిరాజ్ కులపెద్దలు యాట రాంచంద్రయ్య, పిట్టల ఇస్తారి, కూరామ్ భాస్కర్, తేలుశ్రీనివాస్, పసుల సిద్దిరాములు, వెంకటేశ్, కనకయ్య, పిట్టల బిక్షపతి, తేలు బైరయ్య, రాములు,శివకుమార్ నరేష్, గ్రామపెద్దలు తాటికొండ నర్సింహాచారి, అంబాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## సురక్షితమైన ప్రయాణం ఆర్టీసీ బస్సులలో సాధ్యం



**అశ్వాపురం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త.**
సురక్షితమైన,సుఖవంతమైన ప్రయాణం ఆర్టీసీ బస్సులలోనే సాధ్యమని మణుగూరు డిపో మేనేజర్ స్వామి తెలిపారు.మణుగూరు డిపో ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజలవద్దకు ఆర్టీసీ కార య్రక్రమంలో భాగంగా గురువారం ఆయన రామచంద్రాపురం పంచాయతీలోని గరిఒడ్డు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డిపో మేనేజ ర్ స్వామి మాట్లాడుతూ ఆర్టీసీలో తక్కువ చార్జీలతో సురక్షితంగా గమ్యం చేరవచ్చని,ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సైదులు మాట్లాడుతూ మొండికుంటలో ప్రారంభించిన కార్గో సేవలతో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరుకులు పంపవచ్చని,లాజిస్టిక్స్ ద్వారా సుదూర ప్రాంతాలైన బెంగుళూరు,చెన్నయ్‌కు పార్శిల్ కవర్ సేవలు అందుబాటులో వున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం సర్పంచ్ కాక అశోక్,ఆర్టీసీ సిబ్బంది ఉపేందర్,లుర్దయ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా డబుల్‌బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను పార్టీలకు అతీతంగా పేదలకు కేటాయించాలని బీజేపీ అర్భన్ అద్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపాలిటి పరిధిలోని పెద్దకుంటపల్లి, వేశాలపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను రాజకీయాలకు అతీతంగా కేటాయించాలని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్‌ను కోరారు. ఈ సమావేశంలో నాయకులు బట్టు రవి, తుమ్మేటి రాంరెడ్డి, జోరు కృష్ణకాంత్, మందల రఘునాద్‌రెడ్డి, మోతే రమేష్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్‌బాపూజీ రాష్ట్ర అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఉత్సాహవంతులైన జనగామ జిల్లాలోని చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత జౌళిశాఖ కార్యాలయ అధికారి తెలిపారు. ఈ అవార్డులు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు, వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని, అవార్డు గ్రహీతలకు రూ.25వేల నగదు, చేనేత శాలువ, మెమెంటో, మెరిట్ సర్టిఫికెట్‌తో సత్కరించబడుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు అర్హత వివరాలు... చేనేత కళాకారులు 30సంవత్సరాల పైబడి వయసు కలిగి చేనేత రంగంలో పది సంవత్సరాలు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని, చేనేత డిజైనర్లు 25సంవత్సరాల పైబడిన వారు చేనేత డిజైన్స్ రంగంలో ఐదుసంవత్సరాలకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలన్నారు. పై అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం పూర్తిచేసి చేనేత, జౌళిశాఖ జనగామ వారి కార్యాలయంలో ఏప్రిల్ 15,2023లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారము, ఇతర వివరాల కొరకు సహాయ సంచాలకులు చేనేత, జౌళిశాఖ జనగామ వారి కార్యాలయమును సంప్రదించాలని తెలిపారు.

# పినపాకకు నిధుల వరద

- అభివృద్ధికి రూ.100కోట్ల నిధుల కేటాయింపు
- వేగవంతంగా పనుల ప్రారంభానికి శ్రీకారం
- వచ్చే విద్యాసంవత్సరం నుంచే మణుగూరు పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం
- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



*మణుగూరు, (ప్రభాతవార్త), ఫిబ్రవరి 23:*
పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.100కోట్ల ప్రత్యేక నిధులను విడుదల చేశారని తెలంగాణ ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటించారు. ఆయన గురువారం స్థానిక విలేకరులతో మణుగూరు క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి పినపాక అభివృద్ధి కోసం కేటాయించబడ్డ నిధులతో చేపట్టనున్న 487 పనులకు సంబంధించి నివేదిక విడుదల చేశారు. మండలాలవారీగా నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలోనూ చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్రనివేదికను విలేకరుల ముందు ఉంచారు. ప్రధానంగా రూ.18కోట్లతో వ్యవసాయ అవసరాలు తీర్చే వట్టివాగు చెరువును కరకగూడెం మండలంలో తవ్వించేందుకు నిధులు మంజూరయ్యాయని, పనులు అతిత్వరలో ప్రారంభమై రెండు నెలల్లో సాగునీటి చెరువు అందుబాటులోకి రాబోతుందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాలు పూర్తైనా ఇప్పటికీ రహదారి వసతికి నోచుకోని నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామాలైన అశ్వాపురం మండలంలోని మనుబోతులగూడెం, మణుగూరు మండలం ఖమ్మంతోగు, బుగ్గ గ్రామాలకు శాశ్వత ప్రాతిపదికన రోడ్లు నిర్మించేందుకు రూ.10కోట్లు వెచ్చించబోతున్నామని రేగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి పరిపాలనా అనుమతులు లభించాయని, నిధులు విడుదలతోపాటు పనుల ప్రారంభానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సుందరీకరణ, ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పిలిచామన్నారు. ఇందులోభాగంగా మణుగూరు జూనియర్ కళాశాల నుంచి బాంబేకాలనీ గాంధీబొమ్మ సెంటర్‌వరకు రూ.10కోట్ల వ్యయంతో సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుతో పాటు రహదారి ఆధునీకరణ పనులు అతిత్వరలో ప్రారంభమవుతాయన్నారు. పట్టణ ప్రజల కళగా మిగిలిన మినీ ట్యాంక్‌బండ్‌పై లైటింగ్ ఏర్పాటుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.2కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆటోనగర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఇప్పటికే కేటాయించబడ్డ స్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మౌళికవసతుల కల్పనకోసం రూ.కోటి కేటాయించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అందంగా రూపుదిద్దుకుంటున్న సెంట్రల్‌పార్కులో మరిన్ని వసతులు కల్పించి ఓపెన్ జిమ్ వీటితోపాటుగా పలుగ్రామాలను ప్రధాన రహదారులకు అనుసంధానం చేస్తూ బీటీ, సీసీ రోడ్ల ఏర్పాటుకు గానూ ప్రణాళికా ప్రక్రియ పూర్తైందని, పలు పనులకు టెండర్లు పిలవడం కూడా జరిగిందని రేగా పేర్కొన్నారు. మణుగూరు మండలం, పట్టణానికి సంబంధించి ఏర్పాటుచేసేందుకు నిధులు మంజూరుచేశామని రేగా తెలిపారు. సుర్జా బస్టాండ్ అభివృద్ధికి ఇప్పటికే రూ.70లక్షలు నిధులు వినియోగించామని, దీంతోపాటుగా నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునీకరించడం మూలంగా కళాశాల విద్యార్థులకు, పెరుగుతున్న పట్టణ ప్రజల అవసరాలు తీరడానికి రూ.5కోట్ల నిధులు ఇప్పటికే మంజూరు చేశామన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల చిరకాల కోరికైన పాలిటెక్నిక్ విద్యను రానున్న విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వపరంగా అన్ని అనుమతులతోపాటు వసతుల కల్పనకు నిధులు మంజూరుచేస్తూ జీవో విడుదలైందని రేగా ప్రకటించారు. ఇందులో భాగంగా రూ.38కోట్ల నిధులను పాలిటెక్నిక్ విద్యకు కేటాయించారన్నారు. తక్షణ అవసరాల కోసం రూ.4కోట్ల నిధులను వినియోగించుకునేలా తాత్కాలిక ప్రాతిపదికన తరగతులు ప్రారంభించేందుకు డిగ్రీకళాశాలలో ఏర్పాట్లకు శ్రీకారం చుట్టామన్నారు. జిల్లా పరిధిలోని ప్రతిప్రభుత్వ పాఠశాలలో మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి రానున్న విద్యాసంవత్సరంలో మూడు విభాగాలతో ప్రారంభం కానున్న తరగతులకు సంబంధించి వివరాలు అందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది జరగబోయే పాలిసెట్ ఎంట్రన్స్ టెస్ట్‌కు మణుగూరు డిగ్రీకళాశాలలో కూడా పరిక్షా కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని పరిసరప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విప్ రేగా కోరారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు, బీఆర్ఎస్‌పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రమాదేవి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కత్తి రాము, అక్కిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంపుకొడుతున్న మరుగుదొడ్లు

- మెయింటెనెన్స్ మరిచిన కొత్తగూడెం మున్సిపాలిటీ
- ప్రజల ధనం రోడ్డుపాలు
- అధ్వాన్నంగా మారిన పోస్టాఫీస్ పబ్లిక్ టాయిలెట్స్
- నీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు



*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఫిబ్రవరి 23 - (ప్రభాతవార్త):*
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి




ఏదో ఒక పని నిమిత్తం జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి నిత్యం ప్రజలు వస్తుంటారు. అందులోనే ప్రధాన కూడళ్లలో జనం రద్దీ ఎక్కువగానే ఉంటుంది. అయితే పట్టణంలో ప్రజా మరుగుదొడ్లు ఎక్కడా లేకపోవడంతో పట్టణ ప్రాంతానికి పనుల నిమిత్తం వచ్చే మహిళలు, ప్రజలు మలమూత్ర విసర్జన కోసం పడుతున్న ఇబ్బందులను గుర్తించి కొత్తగూడెం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మరుగుదొడ్లను నిర్మించారు. అయితే అందులో సరైన నీటి వసతి కల్పించాల్సిన అధికారులు దాన్ని మర్చిపోయారు. అత్యవసరంగా మరుగుదొడ్లకు వెళ్లే వారికి కంపుకొడుతున్న మరుగుదొడ్లను చూసి వాంతులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదెక్కడో మారుమూలన ఉందనుకుంటే పర్వాలేదు కానీ పట్టణం నడిబొడ్డున పోస్టాఫీస్ సెంటర్‌లో ఉంది. పోస్టాఫీస్ సెంటర్‌తో పాటు పక్కనే ఉన్న కోర్టుకు వచ్చే వారు కూడా ఈ మరుగుదొడ్లను వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేశారు. అయితే మెయింటెనెన్స్ సరిగా లేకపోవడంతో మొత్తం దుర్వాసన వెదజల్లుతోంది.

**- మెయింటెనెన్స్ మరిచిన మున్సిపాలిటీ**

ఆర్భాటంగా క్లీన్ అండ్ గ్రీన్ కొత్తగూడెం అంటూ పేరు పెట్టి మరి స్వచ్ఛ మున్సిపాలిటీ కింద నిర్మించిన మరుగుదొడ్ల మెయింటెనెన్స్‌ను మున్సిపాలిటీ అధికారులు మర్చిపోయారు.



అందుకు నిదర్శనమే పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న టాయిలెట్స్. ఎందుకంటే నీళ్లు రాకపోవడంతో, చాలా అర్జెంట్ అయిన వారు చేసేదేమీ లేక నీళ్లు లేకపోయిన లెట్రిన్‌లో పైనే కూర్చొని వచ్చేస్తున్నారు. ఇది తెలియక ఎవరైనా లోనికి



వెళ్తే ఇక వాంతులు చేసుకోవాల్సిందేనంటూ పలువురు చెప్తున్నారు. ఛీ... అధికారులు మరీ ఇలా చేస్తారా... మున్సిపాలిటీలో నిర్మించిన ఈ మరుగుదొడ్ల మెయింటెనెన్స్ ఎందుకు మర్చిపోయారంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజల ధనం మొత్తం రోడ్డుపాలు చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. బయటి నుంచి చూస్తే మాత్రం పైన వాటర్ ట్యాంకులు దర్శన మిస్తున్నాయి. హమ్మయ్య నీళ్లు ఉన్నాయిలే అనుకొని వెళ్తే మాత్రం ఇక కక్కుకోవడమేనని ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి మరుగుదొడ్ల మెయింటెనెన్స్ చూడాలని, అన్ని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం ఉండేలా చూడాలంటూ కోరుతున్నారు.

# పదిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం

- జిల్లాలో పరీక్ష రాయనున్న 12,490 మంది విద్యార్థులు
- టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23 - (ప్రభాతవార్త):*
పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ పదవ తరగతి పరీక్షలు, మన ఊరు మన బడి, తొలిమెట్టు కార్యక్రమాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 12,490 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, వీరిలో 6074 మంది బాలురు, 6416 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 71 కేంద్రాలను ఏర్పాటు చేశామని, సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమం గురించి మాట్లాడుతూ... జిల్లాలో ఎంపిక చేసిన 46 మోడల్ పాఠశాలల్లో ప్రారంభించామన్నారు. 29 పూర్తిస్థాయిలో అయ్యాయని, ఈ పనులు పురోగతిలో ఉన్నాయని, 2 పనులు ప్రారంభించాల్సి ఉన్నట్లు చెప్పారు. 13 పాఠశాలల్లో రంగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 5 పాఠశాలలకు డ్యూయల్ డెస్కులు వచ్చినట్లు చెప్పారు. 16 పాఠశాలల్లో చెక్ బోర్డులు ఏర్పాటు చేశామని, 24 పాఠశాలలకు రావాల్సి ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరీక్షల సహాయ సంచాలకులు మాధవరావు, అకడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్‌లు పాల్గొన్నారు.



# కనీస వేతనచట్టం అమలు చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**

యూనివర్శిటీలో నెలకొన్న స్థానిక సమస్యలుపరిష్కరించి కనీస వేతనచట్టం జీవోను అమలు చేయాలని కేయూ సీఐటీయు యూనియన్ డిమాండ్ చేసింది. తెలంగాణ యూనివర్శిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం కేయూలో వర్శిటి దినసరి వేతన లంసం క్యాజువల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు మెట్రో రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చ కాయల చిరంజీవి హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర యూనివర్శిటి రాష్ట్ర అధ్యక్షుడు మెట్టురవి మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని యూనివర్శిటీలలో దినసరి వేతన లంసం క్యాజువల్ కాంట్రాక్టు ఉద్యోగులు దాదాపు 25సంవత్సరాల నుంచి పనిచేస్తూ కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కనీస వేతనాలు చట్టం జీవో నంబర్ 60అమలు చేయాలని డిమాండ చేశారు. కార్యక్రమంలోకేయూ సీఐటీయు కమిటీ అధ్యక్షులు



ఆకుతోట రామచందర్, వర్కింగ ప్రెసిడెంట్ దేశిని రవికుమార్, ఉపాధ్యక్షులు సంఘాల రాజు, మేకల శ్రీనివాస్, పల్లం రాజు, ఎం.మధు, సహాయ కార్య దర్శి గాజరాజు, ఎండి.నయీమ్, డి. కృష్ణ, పి.శోభ, ఆర్.ప్రభాకర్, నిర్వాహక కార్యదర్శి సిహెచ్. రమేష్, ఎం.వెంకటేశ్వర్లు, సంఘాల శ్రీనివాస్, ఇ.సందీప్, ఎం. వినోద్, కోశాధికారి ఎం.రాజేందర్, ఈసీ మెంబర్స్ డి.రాణి, అజ్మత్ నర్మదా, లక్ష్మీ పాల్గొన్నారు.

# నర్సంపేటలో ప్రజాసంఘాల ఆందోళన



**నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కాకతీయ మెడికల్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈమేరకు పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, ఎబిఎస్ఎఫ్, ఇతర ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేసారు. ఆయా సంఘాల భాధ్యులు బొట్ల నరేష్, గద్బమీద బాలకృష్ణ, ఎండి ఫరీదాలు రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతూ రోజురోజుకి మహిళల మీద అఘాయిత్యాలు, వేధింపులు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టాల్సిన పాలకులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళల రక్షణ కొరకు అనేక చట్టాలు తీసుకొచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోతున్నదని, చట్టాలను పకడ్బంధీగా అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. మెడికో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం విశయంలో తోటి విద్యార్థులు ఫిర్యాదు చేసినప్పటి హెచ్ఒడి మాత్రం అలాంటిది ఏమీ లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని, హెచ్ఒడిని విధుల నుండి తొలిగించాలని డిమాండ్ చేసారు. లేని తీరుకు పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలకోటి అనిల్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, పైసా గణేష్, రాహుల్, రాజేందర్, సురేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణి

**గంగారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

గంగారంలోని కెజిబివి కళాశాలకు చెందిన విద్యార్థులకు నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ములుగుకు చెందిన సామాజిక కార్యకర్త భూక్య దేవి సింగ్ ఉచితంగా అందజేసారు. ఈమేరకు గురువారం ఆ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవిసింగ్ మాటాడుతూ వ్యవస్థ మార్పుకోసం, విద్యార్థుల భవిష్యత్తుకోసం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ సహాయంతో కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, సామాజికవేత్త దొంతి విజేందర్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

**గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కాకతీయ మెడికల్ కాలేజీలో పిజి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని టిజివిపి రాష్ట్ర కార్యదర్శి బోడ మనోహర్ డిమాండ్ చేసారు. ఘటనకు కారకులుగా చెపుతున్న సీనియర్స్‌పై వెంటనే అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, వారి మెడికల్ డిగ్రీని రద్దు చేయాలని అన్నారు. విద్యార్థిని ఫిర్యాదు పట్ల నిర్లక్ష్యం చూపిన అధికారులను ఇందుకు భాధ్యులుగా చేసి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. డిఎంఇ వ్యాఖ్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణలోకి తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు.

## దివ్యాంగుల గ్రీవెన్స్ వాయిదా

**గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ఈనెల 24న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన తలపెట్టిన దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల జిల్లా అధికారులు వాయిదా వేసినట్లు గూడూరు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు. జిల్లాలోని దివ్యాంగుల పరిష్కారం కొరకు డిడబ్ల్యుఓ ఆధ్వర్యంలో ఈ గ్రీవెన్స్ ఏర్పాటు చేయగా దానిని వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలపారని, గూడూరు ఐసిడిఎస్ పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల దివ్యాంగులు గమనించి సహకరించాలని సిడిపిఓ కోరారు.




## కేటీఆర్‌ను కలిసిన కేయూ విద్యార్థినాయకుడు సుమన్

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**



భూపాలపల్లి జల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన యూత్ ఐకాన్ ఐటీ మున్సిపల్ పట్టణాభివృద్ధి అండ్ ఇండస్ట్రీస్ శాఖ మాత్యులు కె.తారక రామారావును కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి నాయకుడు, బీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు కలకుంట్ల సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందచేశారు.

## జాతీయ సదస్సులో చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన ఆచార్య వెంకట్రాంరెడ్డి



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**

కేయూ భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు బి.వెంకట్రామరెడ్డికి ధరనమపురి తమిళనాడులోని పెరియార్ యూనివర్శిటి పీజీసెంటర్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఇండియన్ స్పెక్ట్రో ఫిజిక్స్ అసోసియేషన్ వారి జాతీయ సదస్సులో ఒక సెషన్‌కు చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. గురువారం జరిగిన సైన్స్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ ఇట్స్ అడ్వాన్స్మెంట్స్ ఇన్ రీసెంట్ ట్రెండ్స్ అనే సదస్సులో పత్ర సమర్పణ చేశారు. ఆచార్య బి.వెంకట్రామరెడ్డిని పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మహిళలకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని నర్సంపటే మున్సిపల్ చైర మ్రన్ గుంటి రజనికిషన్ అన్నారు. పట్టణంలోని రెండవ వార్డులో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో ఛాయా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని గురువారం చైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. ఉపాధి శిక్షణల ద్వారా జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న ఎఫ్ఎంఎం, ఛాయా సాంఘిక సేవా సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్రి రాజు, సంస్థ కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ప్రాజెక్టు అధికారి ఎర్ర శ్రీకాంత్, ముస్లిం మత పెద్ద కాజినౌమాన్, కోట డేవిడ్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మైనింగ్, రెవెన్యూ అధికారుల తనిఖీలు

**- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం**

**- 23 లారీలు, 17 ట్రాక్టర్లు, 3 జేబీసీలకు జరిమానాలు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:** మట్టి, ఇసుక అక్రమ రవాణా చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మైనింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అట్టి ఆదేశాలపై కదిలిన మైనింగ్, రెవెన్యూ అధికారులు రెండు రోజులుగా జిల్లాలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం మైనింగ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెంలోని సతీష్ క్వారీలో అక్రమంగా డ్రిల్లింగ్ చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఒక టిప్పర్, ఒక బ్రేకర్, రెండు ప్రొక్లైన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు మైనింగ్ ఏడీ జయ్‌సింగ్ తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి, రాళ్లు, ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు, వాహనాల సీజ్ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మట్టి, ఇసుక రవాణా జరిగే ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అనుదీప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాల్వంచ మండల పరిధిలో మట్టి, అక్రమ ఇసుక రవాణాపై మైనింగ్, రెవెన్యూ, పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపి 23 లారీలు, 17 ట్రాక్టర్లు, 3 జేసీబీలు పట్టుకున్నారని చెప్పారు. వీరి నుంచి రూ.12 లక్షల 65 వేల జరిమానా వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా దందా నియంత్రణకు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# నర్సంపేట వార్త

## గంజాయి స్వాధీనం

**పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:** పాల్వంచ రూరల్ పోలీసులు గురువారం రెండు కేజీల 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గంజాయికి అలవాటు పడ్డ రుద్రంపూర్‌కు చెందిన దుర్గాప్రపసాద్, లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన శెట్టిపల్లి శరత్‌బాబులు డొంకరాయిలోని రాజును సంప్రదించి అతని వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేశారు. ఎవరికి అనుమానం రాకుండా ఉండటం కోసం బైక్‌పై వెళ్లి రుద్రంపూర్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో పాల్వంచ మండలం బసవతారక కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసుల కంటపడానదరు. అనుమానాస్పదంగా ఉన్న వారి ప్రవర్తన చూసి బైక్‌ను ఆపి తనిఖీ చేయగా బ్యాగులో గంజాయి బయటపడింది. నింధితులిద్దరిని స్టేషన్‌కు తరలించి విచారణ నిర్వహించారు. మూడో ముద్దాయి రాజు పరారీలో ఉండగా అతని కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.44 వేలు ఉంటుందని అంచనా. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ముగిసిన రెండురోజుల శిక్షణా తరగతులు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:**



స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ అనే అంశంపై గత రెండు రోజులుగా నిర్వహించిన శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. బుధ, గురువారాల్లో టాస్క్ ట్రైనర్ జే.రాజేష్ పాల్గని విద్యార్థినులకు పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించే దిశగా కావాల్సిన మెళకువలను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతా శారద, టాస్క్ కో ఆర్డినేటర్ ఆశాజ్యోతి, సునీత పాల్గొన్నారు.

## ఆరోగ్య సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:**



ఆరోగ్యమే మహా భాగ్యం అని ఆరోగ్యానికి అందరికీ అందిం చాలనే తపనతో ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఆరోగ్య సదస్సును జరుపుకోవడం అభినందనీ యమని సీనియర్ సర్జన్, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన ఇంటిపై గార్డెన్‌లో జరిగిన కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివిధ వైద్య విధానాలకు సంబంధించిన ప్రముఖ వైద్యులు పాల్గొని ఆరోగ్య అభిమానులకు పలు సూచనలు, సలహాలు చేస్తారని, వారి సందేహాలను నివృత్తి చేస్తారని అన్నారు. ఈ నెల 26వ తేదీన ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. ఆరోగ్య సదస్సు కో ఆర్డినేటర్ బత్తుల కృష్ణయ్య, ప్రకృతి ఆవ్రమం సభ్యులు బాలశౌరి, నాగా సీతారాములు, యెర్రా కామేష్, ప్రకృతి ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావు, బంగారి శంకర్, ముత్యాల రాజేష్, పాషాలు పాల్గొన్నారు.

## ముబిన్‌పాషాకు జాతీయ యువ పురస్కారం



**జూలూరుపాడు, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:** ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ నేషనల్ యూత్ అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్రం జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన యువ విద్యార్థి ఎస్‌కే ముబిన్‌పాషాకు జాతీయ యువజన అవార్డు లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ విద్యార్థికి పతకం, ప్రశంసా పత్రం అందించారు. రూ.10 వేలు చెక్కును అందించారు. ఈ కార్యకక్రమంలో ఎస్‌జీఎఫ్ అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, బొడ్డు శ్రీనివాస్, హెచ్‌ఎం జ్యోతిరాణి, కలానయణిలు పాల్గొన్నారు.

## గంజాయిని పట్టుకున్న త్రీటౌన్ పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఎంహెచ్ 04 టీఎఫ్ 7107 నంబర్ గల టాటా ఏస్ గూడ్స్ వాహనంలో నాలుగు కేజీల గంజాయిని తరలిస్తున్నారు. పోలీసులు అడ్డుకొని పరిశీలించగా గంజాయి ఉన్నట్లు బయటపడింది. దీని విలువ రూ.78,500 ఉంటుందని చెప్పారు. వాహనంతో పాటు గంజాయి తరలిస్తున్న షాహిన్ యూసుఫ్ ఖాన్, మోషిన్ కాదం ఆలీ షేక్‌లు ముంబాలోయిన మంకుర్ద్ ఏరియాకు ఈ గంజాయిని తరలిస్తున్నట్లు తెలిసింది. వీరిని పోలీసులు పట్టుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు ఇద్దరిపై కేసులు నమోదు చేశారు.



## పోక్సో కేసులో నింధితునికి 25 సంవత్సరాలు కఠినకాగారశిక్ష

**- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**



**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:** దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తూరుబాక గ్రామంలో 2018వ సంవత్సరంలో 16 నెలల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ నింధితుడు అజ్మీరా సాయి కిరణ్‌కు 25 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానాను విధిస్తూ గౌరవ ఫస్ట్ క్లాస్ అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి శ్యాంశ్రీ తీర్పు వెలువరించారు. దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో పోక్సో యాక్టు 2012 ప్రకారం అపనపటి సీఐ బాలకృష్ణ కేసు నమోదు చేశారు. ఈకేసునకు విచారణాధికారిగా అప్పటి భద్రాచలం ఏఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్ సమగ్ర దర్యాప్తు చేపట్టి కోర్టు వారికి పూర్తి సాక్ష్యాధారాలను సమర్పించారు. ఈ కేసులో నింధితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవీడీ లక్ష్మీ, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, కోర్టు డ్యూటీ అధికారులు, హెడ్ కానిస్టేబుల్ హరిగోపాల్, కానిస్టేబుల్ హనుమంతరావులను ఎస్పీ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రంథాలయంలో ఉచిత వైఫై ఏర్పాటు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం జిల్లాకేంద్ర గ్రంథాలయంలో డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు చదువుతున్న యువతీ, యువకుల కోసం ఉచిత అన్‌లిమిటెడ్ వైఫై కనెక్షన్ ఏర్పాటు చేయించారు. రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రూప్ 1,2,3,4, ఎస్సై, కానిస్టేబుల్, వివిధ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతున్న కొత్తగూడెం, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు వారి ఉపయోగార్థం ఉచిత అన్‌లిమిటెడ్ వైఫై కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ ట్రస్టు కో ఆరినడనేటర్ మోదుగు జోగారావు, ట్రస్టు మేనేజర్ ప్రభాకర్, గ్రంథాలయం లైబ్రేరియన్, యువతీ యువకులు పాల్గొన్నారు.



# జనహృదయ నేతకు ఘన నివాళి

**అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారన్న**

**ములుగు లో నెలకొన్న విషాదచాయలు**

**కన్నీరు పెట్టుకున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క**

**పార్థివ దేహానికి రాజకీయ నాయకుల నివాళులు**

ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమార స్వామి అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొంతున్న కుమారన్న మరణించడంతో ములుగులో విషాదచాయలు నెలకొన్నాయి. కాంగ్రేస్ పార్టీలో కీలకంగా వ్యవహరించి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షునిగా సేవలందించి పార్టీ పటిష్టానికి కృషిచేశాడు. కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్కకు కుడి భుజంగా ఉంటూ పార్టీని పటిష్టపరిచి ఆమె గెలుపొలో ఎనలేని కృషి చేశాడు. కరోనా సమయంలో తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా సీతక్కతో కలిసి పేదలకు బియ్యం, దుస్తులు పంపిణీ చేయడంలో కీలకంగా పని చేశారు. కుమారన్న మరణించాడన్న విషయం తెలుసుకున్న సీతక్క హుటాహుటిన ములుగు కు చేరుకునే ఆయన పార్థివ దేహంపై కాంగ్రేస్ కండువా కప్పి, నివాళులర్పించి బోరున విలపించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాం గ్రేస్ పార్టీ నాయకుడిగానే కాకుండా సీతక్కతో ఆయనకు అక్కా అన్నా బంధం ఉండటం ఆయన మరణాన్ని ఆమె జీర్ణించుకోలేకపోతుంది. నల్లెల కుమార స్వామి మరణ వార్త తెలుసుకున్న మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, హన్మకొండ, భూపాలపల్లి, జనగాం జిల్లాల కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డిలు హాజరై నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ సానుభూతిని వ్యకత ం చేశారు. ప్రజలో నోట్లో నాలుకలా ఉండే కుమార స్వామి మరణిం చాడని తెలుసుకున్న ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా వచ్చి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. విద్యార్థి దశనుండే రాజకీయ రంగంలో అడుగిడిన ఆయన ములుగు జూనియర్ కాలేజీ ప్రసిడెంట్గా పనిచేసి విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. సుమారు 40 సంవత్సరాలుగా రాజకీయంగా తన జీవితం కొనసాగించి పేద ప్రజలకు అండగా నిలబడ్డారు. విద్యార్థి దశ నుండే అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ములుగు సర్పంచ్గా రెండు పర్యాయాలు, ఎంపీపీగా ప్రజలకు సేవలందించారు. ప్రస్తుతం కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న క్రమంలో అనారోగ్యంబారిన పడ్డారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మాట్లాడుతూ కుమారన్న మరణం కాంగ్రేస్ పార్టీకి



తీరనలోటని అన్నారు. కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలకు మరువలేనవని, పేదల పక్షాన నిలిచి పోరాడిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె తెలిపారు. ఆమె వెంట కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు రాజకీయ పార్టీలకతీతంగా పలువురు హాజరయ్యారు. కాగా ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా కుమార స్వామి మృత దేహానికి నిశాళులర్పించారు.

# కంతనపల్లి బీజేపీ భరోసా కార్నర్ సమావేశం

కన్నాయిగూడెం ప్రభాతవార్త: గురువారం కన్నాయిగూడెం మండల కేంద్రాల్లోని కంతనపల్లి లక్ష్మీపురం గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షులు కావిరి సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీ ప్రజాగోసా బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిధిగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలై దళిత బహుజన వర్గాల మహిళలు బహిర్భుమికి బయటకు పోవడం వలన అనేక ఇబ్బందులకు గురి అవుతూ ఉన్నారనే ఉద్దేశ్యంతో ప్రధామంత్రి నరేంద్ర మోడీ నిరుపేదలైన అక్కలు చెల్లెలు ఎవ్వరు కూడా బహిర్భుమికి బయటకు



వెళ్లకూడదాని స్వచ్ఛభారత్ స్కిం పెట్టి ప్రతియొక్క బాత్రూమ్కు రూ.12వేలు మంజూరు చేస్తే కన్నాయిగూడెం మండలంలోని బిఆర్ఎస్, కాంగ్రేస్ నాయకులు, మండల అభివృద్ధి అధికారి బాత్రూమ్లు అయినట్టు ఏటూరు నాగారం ఉమ్మడి మండలంలని నిరుపేదలకు కనీసం బాత్రూమ్ కూడా దక్క బాత్ రూమ్స్ డబ్బులు రూ.9కోట్లు డ్రాచేసుకున్నారని అన్నారు. ఇప్పటికైనా కన్నాయిగూడెం మండల ప్రజలు ఆలోచించండి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజలకు కనీసం ప్రభుత్వం నుండి వస్తున్న స్కీములను కూడా అందకుండా బాతు రూమ్లు కట్టకుండా నిరుపేదలకు చెందకుండా చేసిన కాంగ్రేస్ తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజునేత అన్నారు. ఈ సమావేశంలో బూత్ అధ్యక్షులు దబ్బకట్ల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం, కుడుముల బాబు, కర్నే సంపత్, సురేందర్, దబ్బకట్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-మచ్చపూర్ సర్పంచ్ రేగురి రవీందర్రెడ్డి**

గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచన రేగురి రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు, కళ్లద్దాలు పంపినీ చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్కి, జిల్లా ఇన్చార్జి, ములుగు జిల్లా అధ్యక్షుడు కుసుము జగదీష్కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మచ్చపూర గ్రామంలో నాలుగురోజులు నిర్వహించబడుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ముఖ్య అతిధులుగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుకుమార్, డాక్టర్ చంద్రకాంత్, ఎంపీటీసీ చాపల రమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వంగరి ప్రభాకర్, నాలుగో వార్డ్ మెంబర్ లెంకల రమేష్,



పంచాయతీ కార్యదర్శి స్వాతి, పృధ్వీరాజ్, ఉట్ల ఉప సర్పంచ్ చంద్రమౌళి, ఏఎన్ఎం వెంకట నరసమ్మ, ఎం.సుమలత, అల్వాల కనకయ్య, నరసయ్య, చెన్నూరి శివకృష్ణ, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## కుమారన్న భౌతిక కాయానికి నివాళులర్పించిన

**నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**తెలంగాణ జలవనరుల కమిటీ చైర్మన్ ప్రకాష్**



ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : కాం గ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు కుమార స్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గతంలో ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు.

## నల్లెల కుమారన్న మృతి బాధాకరం

**వైఎస్సాఆర్టిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**

ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి మృతి బాధాకరమని వైఎస్సాఆర్టిపి ములుగు జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన మృతి ములుగు ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆయన మరణ వార్త మమ్మల్ని ఎంతో కలిసి వేచిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ములుగు జిల్లా సాధనలో ఆయన అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. సర్పంచ్, ఎంపీపీగా పనిచేసి, ప్రజల మన్ననలు పొందారని, డీసీసీ అధ్యక్షుడుగా పనిచేసి మంచి గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ



కన్నాయిగూడెం ప్రభాతవార్త: మండలంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మీ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టింది వధితమే. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ వీరస్వామి మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, ఎంపిపి జనగాం సమ్మక్క, సర్పంచులు ఆలేం ప్రభాకర్, దుర్గం నారాయణ, మండల రైతు బంధు సమితి, సభ్యులు కావిరి, చిన్న కృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

## హాజరైన తెలంగాణ రాష్ట్ర మంత్రులు

## రూ.297.32 కోట్ల పనుల ప్రారంభోత్సవం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గంలో రూ. 297.32 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గురువారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కే తారకరామారావు ప్రారంభోత్సవం చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి పసునూటి దయాకర్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి, భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోటి 20 లక్షలతో గణపురం మండలంలో తహసీల్దార్ కార్యాలయం, నాలుగు కోట్లతో నిర్మించిన బీసీ బాలికల గురుకుల భవనం, 229 కోట్లతో నిర్మించిన 994 సింగరేణి కార్మికులకు డబుల్‌బెడ్ రూం క్వార్టర్స్, కోటి వ్యయంతో జిల్లా గ్రంధాలయ సంస్థ భవన నిర్మాణం, 33 కోట్లతో 544 రెండు పడక గదుల ఇండ్లు, 3 కోట్లతో ఆర్‌అండ్‌బి అతిథి గృహం, 23 లక్షలతో నిర్మించిన దివ్యాంగుల కమ్యూనిటీ సెంటర్, 14.59 కోట్లతో నిర్మించిన స్ట్రీట్ వెండర్స్ మార్కెట్, 6.8 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరధ పనులకు, 4.5 కోట్లతో చేపట్టే మిని స్టేడియం నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌కో చైర్మన్ సతీష్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు తదితరులు పాల్గొన్నారు.







# పాఠశాలలను తనిఖీ చేసిన డిఈవో



**కురవి, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణ తీరును, గదులను పరిశీలించి విద్యార్థుల సౌకర్యార్థం గొడగడియారాలను పెట్టాలని ఆదేశించారు. మధ్యాహ్నభోజనం వంటగది దగ్గరకు వెళ్లి పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సమయంలో అందిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించి రుచి చూశారు. అల్పాహారం బాగుందని వంటసహాయకులను, ఎండిఎం ఇంచార్జ్ వెంకన్నను ప్రశంసించారు. పాఠశాలలోని అన్ని అకాడమిక్ రికార్డులను, ఎండిఎం ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరు ప్రతి విద్యార్థిని కేంద్రబిందువుగా తీసుకొని విద్యార్థియొక్క శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలు తెలుసుకొని నాణ్యమైన విద్యాబోధనకు పూర్తిగా అంకితం కావాలన్నారు. విద్యార్థులు 100శాతం మార్కులు సాధించాలనే లక్ష్యం ప్రతి ఉపాధ్యాయునికి ఉన్నప్పుడే సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఆ దిశలో ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జయసాగర్, గిరిజదామోదర్, వెంకన్న, మల్లిఖార్జునరావు, విజయలక్ష్మి, జ్యోతి, అనిత, స్వప్న, కిష్టు, ప్రభాకర్, స్వర్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పునరావాసం ఏర్పాట్లకోసం స్థలపరిశీలన చేసిన అదనపు కలెక్టర్

## నివేదిక సిద్ధం చేయాలని అన్నిశాఖల అధికారులకు ఆదేశాలు



**రఘునాథపల్లి, ఫిబ్రవరి23(ప్రభాతవార్త :**

అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు కింద గతంలో భూములు కోల్పోయిన ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద కాలనీ పునఃనిర్మాణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో వెంటనే రంగంలోకి దిగిన జిల్లా అధికారులు గురువారం మండలంలోని చర్లతండాకు జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐతే గతంలో అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన చర్లతండా వాసులకు అదేవిధంగా సత్యనారాయణపురం వాసులకు పునరావాసం కింద చర్ల తండాకు 5ఎకరాల 13గుంటలు, సత్యనారాయణపురంకు 3ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి కేటాయించడం జరిగింది. ఇందులో చర్ల తండాకు 83ఇండ్లు, సత్యనారాయణపురంకు 40ఇండ్లు కేటాయించారు. కానీ భూములు కోల్పోయిన వారికి ఏళ్లుగడిచినా పునరావాసం కల్పించకపోవడంతో వారంతా కలిసి బీఆర్‌ఎస్‌పార్టీ మండల నాయకుడు భూక్య హుస్సేన్ ప్రత్యేక చొరవ తీసుకుని పలు మార్లు జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు విన్నవించగా వీరికి తెలంగాణ ప్రభుత్వం పునరావాసం ఏర్పాటు చేయాలని గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ రావడం జరిగింది. అందులో భాగంగా ఇళ్లనిర్మాణం, సీసీరోడ్లు, డ్రైనేజీ, స్కూలు, గ్రామపంచాయతీ భవనం, అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటిహెల్త్ సబ్‌సెంటర్, విద్యుత్‌లైన్, సెగ్రిగేషన్ షెడ్, శ్మశాన వాటిక, నీటిసౌకర్యం కొరకు వారంరోజుల్లో అన్ని ప్రపోజల్స్ తయారుచేసి పంపించాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశాలుజారీచేశారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మధుమోహన్, తహసీల్దార్ అన్వర్, ఎంపీడీవో హాషీం, పీఆర్ ఈఈ చంద్రశేఖరన్, ఇన్‌చార్జి ఏఈ సతీష్, ఆర్‌డబ్ల్యుఎస్ హౌసింగ్ విద్యుత్‌శాఖల ఉన్నతాధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**గార్ల, ఫిబ్రవరి23 (ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా నాయకులు భాగం లోకేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేయాలని జిల్లా కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి, ఖమ్మం మాజీపార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రంకు తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో బాధితరైతులతో కలిసి వినతిపత్రం అందించి కోరారు. మండల పరిధి పుల్లూరు, బుద్దారం, దోర్నకల్ ప్రా ంతాల సన్న, చిన్నకారు రైతులు కాలువ నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం సాగుచేసుకుంటున్న భూములు ఇవ్వడం జరిగిందని, వాటికి సంబందిత నష్టపరిహారం చెల్లిస్తామని హామీఇచ్చి నేటి వరకు చెల్లించలేదని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు.

భూములను సాగుచేసుకోవడానికి కూడ అవకాశం లేకుండా పోయిందని, అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని, నష్టపరిహారం చెల్లిస్తే అప్పులు తీర్చుకోవచ్చని మూడు యేండ్లనుండి ఎదురుచూస్తున్నామని, అధికారులకు, మంత్రులకు, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందించి విన్నవించుకున్నా ప్రభుత్వంలో చలనం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషిచేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్రనాయకులు శెట్టివెంకన్న, గునగంటి రాజన్న, భూక్య సంధ్య, వాంకుడోత్ మోహన్, గుగులోత్ వశ్య, ఇస్లావత్‌రాము, తదితరులున్నారు.

# నివేదిక సిద్ధం చేయాలని అన్నిశాఖల అధికారులకు ఆదేశాలు

## జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము

**జనగామ టౌన్, ఫిబ్రవరి23(ప్రభాతవార్త :**

రాబోయే రోజులలో మన ఊరు మనబడి లాంటి బృహత్తర కార్యక్రమలతోపాటు డ్రాప్ అవుట్ల తగ్గింపు మొదలైన అంశాలలో అన్నిమండలస్థాయిలలో పనిచేస్తున్న సీఆర్‌పీలు, ఎంఐఎస్‌లు, సీవోలు, ఐఈఆర్‌పిల పాత్ర గణనీయమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. జనగామ జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేస్తున్న ఎంఐఎస్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు(సీఆర్‌పీ)లు, ఐఈఆర్‌పిలతో స్థానిక సెయింట్‌మేరీస్ హైస్కూల్‌లో గురువారం రివ్యూమీటింగ్‌ను క్వాలిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నిమండలాల నోడల్ అధికారులు పాల్గొనగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము హాజరై మాట్లాడుతూ సీఆర్‌పీలు, ఎంఐఎస్‌లు, సీఓలు, ఐఈఆర్‌పిలు మండలస్థాయి నుంచి జిల్లా విద్యాశాఖకు అనుసంధానం అవుతూ విద్యాశాఖ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని, రాబోయే రోజులలో ఎలాంటి కార్యక్రమాలలోనైనా మన ఊరు, మనబడి లాంటి బృహత్తర కార్యక్రమాలలో, డ్రాప్ అవుట్ల తగ్గింపు మొదలైన అంశాలలో వీరందరి పాత్ర గణనీయమైనదని తెలిపారు. అనంతరం క్వాలిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, సీఎంఓ నర్సింహారావు, ఏఎస్‌వో రమేష్‌లు సీఆర్‌పీలు, ఎంఐఎస్‌లకు, సీవోలకు ఐఈఆర్‌పీలకు వివిధ అంశాలలో సూచనలు చేశారు. అలాగే హాజరైన నోడల్ అధికారుల అందరు వారి వారి మండలాల్లో జరిగే కార్యక్రమాలను తెలియచేశారని, వారి పరిధిలోని ఎంఐఎస్‌లకు, సీఆర్‌పీలకు, సీవోలు, ఐఈఆర్‌పీలకు తగు సూచనలు, సలహాలు చేశారన్నారు.



# న్యూట్రీ గార్డెన్ మొక్కల పెంపకం

**గార్ల, ఫిబ్రవరి23 (ప్రభాతవార్త:**

గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందించాలని అంగన్‌వాడీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధి పుల్లూరు పంచాయితీ సూర్యతండాలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్ నేతకాని ఎమేల్య న్యూట్రీ గార్డెన్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా సెంటర్‌లో న్యూట్రీగార్డెన్ ఆకుకూరలు, కూరగాయల మొక్కలు నాటి మాట్లాడుతు మార్కెట్‌లో లభించే ఆకుకూరలు, కూరగాయలు వివిధ రకాల పెస్టిసైడ్ మందులతో పండించడం జరుగుతుందని, అంగన్‌వాడి సెంటర్ ద్వారా స్వచ్ఛమైన పోషకహారం విలువలున్న ఆహారం అందించాలనే సెంటర్‌లో న్యూట్రీగార్డెన్ మొక్కలు నాటడం జరిగిందన్నారు. దీంతో స్వచ్ఛమైన ఆకుకూరలు, కూరగాయలు అందుతాయని ఆరోగ్యపరంగా మేలు జరుగుతాయని సూచించారు. ఈకార్యక్రమంలో ఆయాలు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీని కాపాడుకుందాం భలోపేతానికి కృషి చేద్దాం

మండల ప్రధాన కార్యదర్శి గోర్రె మహేందర్

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 23:



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ రోజు రోజు దిగ జారి పోతుందని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోర్రె మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రస్తుత హుస్నాబాద్ నియోజక వర్గ పరిధిలోని ఎల్కతుర్తి మండలంలో కాంగ్రెస్ దిగ జారి పోతుందని రాష్ట్రం వచ్చిందే కాంగ్రెస్ వలన అని ఓటు భ్యాంకు ఉన్న మండలాల్లో ఎల్కతుర్తి మండలం ఒకటని 2014లో రాజకీయ పరిణామాల్లో భాగంగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయని అన్నారు. గతంలో నాయకులు ఉన్నా లేకున్నా కరుడు గట్టిన కాంగ్రెస్ నాయకుల వలన నియోజక వర్గంలో మండల కేంద్రం ప్రత్యేక స్థానం దక్కించుకుందని గుర్తు చేవారు. అయినా మండల కేంద్రంలోని సరైన కాంగ్రెస్ నాయకులకు గుర్తింపు లేదని భజన పరులకు గౌరవం ఉందని అన్నారు. పార్టీకోసం కష్టపడే నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని లేకుంటే సీనియర్ నాయకులతో పార్టీకి బారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు,

## కెఎంసి వేధింపుల ఘటనలో నిందుతునిపై కేసు నమోదు

ఎస్సీ ఎస్టీ కేసుతో పాటు ర్యాగింగ్ కేసు నమోదు

వరంగల్ ఎసిపి బోనాల కిషన్

వరంగల్ క్రైం ప్రభాతవార్త ఫిబ్రవరి 23:



కాకతీయ మెడికల్ కళాశాల పిజి విద్యార్థిని ధరావత్ ప్రీతిపై జరిగిన వేధింపుల కార్యక్రమంలో భాగంగా నిందుతునిపై ఎస్సీ ఎస్టీ కేసుతో పాటు ర్యాగింగ్ కేసు నమోదు చేసినట్లు వరంగల్ ఎసిపి బోనాల కిషన్ తెలిపారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ నిందుతునిపై బాధితురాలు భదువులు ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ జరిపి అనంతరం శాఖపరమైన కేసు నమోదు చేసామని అన్నారు. విచారణలో నింధుతుడు సైఫ్ గత కొంతకాలంగా వేధిస్తున్నట్లు వాట్సాప్ చాటింగ్ గుర్తించామని నింధుతుని దగ్గర నుండి కొంత మేరకు సమాచారం సేకరించామని అన్నారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు శిక్షార్హులేనని ధోషులు ఎప్పటికైనా తప్పించు కోలేరని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న సమాచారంలో వాస్తవం లేదని సంస్థాగతంగా పూర్తి వాచారణ తీసుకున్నాక పోస్ట్ చేయాలని సూచించారు

## ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పోరేటర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ పోచమ్మమైదాన్‌లోని ఎస్సీ కాలనీలో స్థానికులు రోడ్లు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నామని వారి అభ్యర్థన మేరకు స్పందించిన కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి కార్పోరేషన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ స్థానికంగా గత కొన్ని ఏళ్లుగా ఉన్నటువంటి రోడ్ల సమస్యలను తెలుసుకొని ఎట్టకేలకు ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తున్న కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ స్థానికులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల మార్కెట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ వడివడిగా అడుగులువేస్తున్నారు. ఇప్పటికే డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా రోడ్లు పూర్తి దిశగా సాగిస్తూ 11వందల కోట్లతో మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్, 75 కోట్లతో బస్టాండ్, అన్ని సదుపాయాలతో కూరగాయల మార్కెట్ ప్రారంభించుకొని నేడు పండ్ల మార్కెట్ నిర్మాణ పనులు వడివడిగా నడుస్తున్న తరుణంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం స్థానిక కార్పోరేటర్‌తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ చింతాకుల అనిల్, జెడ్ఆర్సీ మెంబర్ సునీల్, ఇతర అధికారులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## గ్రామాల్లో ప్రమాదకరంగా మారుతున్న వీది కుక్కలు

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని గ్రామాల్లో వీది కుక్కల బెడద ఎక్కువయి ప్రమాదకరంగా మారుతున్నాయి. హైదరాబాద్‌లో చిన్నారిపై జరిగిన కుక్కల దాడి ఘటన తర్వాత గ్రామాల్లో చిన్న పిల్లలకు బయటకు పంపడానికి బయపడుతున్నారు. గ్రామాల్లోని వీది కుక్కలు దారిన పోయే వారిపై మొరుగుతూ బయపెడుతున్నాయని ఒకవేళ దాడి చేసి కుక్క కాటు వేస్తే రేబిస్ వ్యాది సంభవిస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో అయితే బయటకు రాలేని పరిస్తితి కనపడుతుంది. గ్రామాల్లోని వాడలలో వీది కుక్కలు గుంపులుగా ఉండి టూ వీలర్ వాహనాలను కూడా వెంబడిస్తున్నాయి. వాహనాలపై వెళ్తున్న వారు అదుపు తప్పి కింద పడుతుండడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. రాత్రి వేళల్లో అయితే అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా వీది కుక్కలకు వింత వైరస్ సోకిన కుక్కలు గ్రామాల్లో కనబడుతున్నాయి. వాటి శరీరంపై బొచ్చు ఊడిపోయి పుండ్లు వ్యాపించి ఉన్నాయి. గ్రామాల్లో వీటిపై శ్రద్ద పెట్టడం లేదని గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని గ్రామల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుక్కలను నివారించడంలో గ్రామాల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి ప్రజాప్రతినిదుల వరకు కూడా గ్రామాల్లోని సమస్యలపై పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ప్రజాప్రతినిదులు, సంబందిత అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకొని గ్రామాల్లో కుక్కల బెడద లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ ప్రజలు విముక్తి కోరుకుంటున్నారు

బిజెపి నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి



భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23:


తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నుండీ విముక్తి కోరుకుంటున్నారని బిజెపి మండల నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాచర్ల కుమారస్వామి, ఊసకోయిల ప్రకాశ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర బిజెపి నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని కెసిఆర్ పాలనపై విముక్తి చూపుతున్నారని అన్నారు. మండలంలోని ప్రజలు నాయకులు ఇతర పార్టీన నుండి బిజెపికి రావడానికి ఇష్ట పడుతున్నారని ఈనెల 15వరకు స్థానికి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి పార్టీ అందరిని స్వాగతించడానికి అనుకూలంగా ఉందని ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు వెళ్లేందుకు ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊసకోయిల కిషన్, నేతల మోహన్, ఉస్సుల కుమారస్వామి, మాట్ల మొగిళి, సదానందం బొల్లంపల్లి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్ల అప్రమత్తతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టండి

సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ

రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమీషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్





ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

నగరంలో వీధి కుక్కల పట్ల అప్రమత్తతకై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమీషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్‌లలో వీధి కుక్కల దాడుల పట్ల చిన్న పిల్లలు, ప్రజలను అప్రమత్తం చేయడానికి తగు చర్యలు చేపట్టాలని, ఇందుకోసం పాఠశాలల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వీధి కుక్కలు సంచరించే ప్రాంతాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అనుసరించాల్సిన రక్షణ పద్ధతులను పిల్లలకు వివరించాలని, నగరంలోని ప్రజలను అప్రమత్తం చేసే క్రమంలో కరపత్రాలను పంపిణీ చేయడం, హోర్డింగ్‌లను ఏర్పాటుచేయడం బ్యానర్లను ప్రదర్శించాలని, వీధి కుక్కల సంతానాన్ని అరికట్టడానికి స్టెరిలైజేషన్ కేంద్రాలకు కుక్కలను తరలించాడానికి అవసరాల మేరకు వాహనాలను సమకూర్చుకోవాలని, అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి)లో భాగంగా మూగ జీవాల పుట్టుకను అరికట్టడానికి వాక్సినేషన్ చేయించాలని తెలిపారు. వేసవి కాలంలో కుక్కలకు సరైన సమయానికి నీరు లభించకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురై ప్రజల పై దాడులకు దిగే అవకాశం ఉన్నందున జీడబ్ల్యూఎంసీ, మున్సిపాలిటీలలో ఎన్‌జీఓల సహకారంతో నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద నీటి తొట్టెలు ఏర్పాటు చేసి నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని తద్వారా కుక్కల దాడులను అరికట్టవచ్చని అన్నారు. బస్తీ దవాఖాన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, స్వచ్ఛ సర్వేక్షన్‌లో సూచించిన పారామీటర్స్‌పై ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమ నిర్వహణ కోసం ఇప్పటి నుంచే సంసిద్ధమవుతూ నిర్దేశించిన లక్ష్యానికనుగుణంగా నర్సరీలో మొక్కలు పెంచేలా చర్యలు చేపట్టాలని సీడీఎంఏ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీఎంహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, వెటర్నరీ డాక్టర్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాసం ఏర్పాట్లకోసం స్థలపరిశీలన చేసిన అదనపు కలెక్టర్

## -నివేదిక సిద్ధం చేయాలని అన్నిశాఖల అధికారులకు ఆదేశాలు



**రఘునాథపల్లి, ఫిబ్రవరి23ప్రభాతవార్త :** అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు కింద గతంలో భూములు కోల్పోయిన ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద కాలనీ పునఃనిర్మాణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో వెంటనే రంగంలోకి దిగిన జిల్లా అధికారులు గురువారం మండలంలోని చర్లతండాకు జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐతే గతంలో అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన చర్లతండా వాసులకు అదేవిధంగా సత్యనారాయణపురం వాసులకు పునరావాసం కింద చర్ల తండాకు 5ఎకరాల 13గుంటలు, సత్యనారాయణపురంకు 3ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి కేటాయించడం జరిగింది. ఇందులో చర్ల తండాకు 83ఇండ్లు, సత్యనారాయణపురంకు 40ఇండ్లు కేటాయించారు. కానీ భూములు కోల్పోయిన వారికి ఏళ్లుగడిచినా పునరావాసం కల్పించకపోవడంతో వారంతా కలిసి బీఆర్ఎస్‌పార్టీ మండల నాయకుడు భూక్య హుస్సేన్ ప్రత్యేక చొరవ తీసుకుని పలు మార్లు జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు విన్నవించగా వీరికి తెలంగాణ ప్రభుత్వం పునరావాసం ఏర్పాటు చేయాలని గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ రావడం జరిగింది. అందులో భాగంగా ఇళ్ల నిర్మాణం, సీసీరోడ్డు, డ్రైనేజీ, స్కూలు, గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటిహెల్త్ సబ్‌సెంటర్, విద్యుత్‌లైన్, సెగ్రిగేషన్ షెడ్, శ్మశాన వాటిక, నీటిసౌకర్యం కొరకు వారంరోజుల్లో అన్ని ప్రపోజల్స్ తయారు చేసి పంపించాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మధుమోహన్, తహసీల్దార్ అన్వర్, ఎంపీడీవో హాషీం, పీఆర్ ఈఈ చంద్రశేఖరన, ఇన్‌చార్జి ఏఈ సతీష్, ఆర్‌డబ్ల్యుఎస్ హౌసింగ్ విద్యుత శాఖల ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

# ఎల్లప్పుడు ప్రజల వెంటే కాంగ్రెస్‌పార్టీ

## -దేశ సంపద ఆదాని కుటుంబానికి అంకితం -టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి23ప్రభాతవార్త :** దేశసంపదను మొత్తం ఆదాని కుటుంబానికి ప్రధాని మోడీ ధారాదత్తం చేస్తున్నాడని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర విమర్శించారు. గురువారం ఆమె మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, నింగినంటుతున్న నిత్యావసర ధరలు, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడుతున్న భారత ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీగా క్రోని క్యాపిటలిస్టులకు నిధులకోసం ప్రభుత్వ ఖజానాను బహిరంగంగా కొల్లగొట్టిన మొత్తాన్ని పీఎం లింక్డ్ ఆదాని మెగా స్కామ్ గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ కుంభకోణాన్ని రాహుల్‌గాంధీ, కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు పార్లమెంట్‌లో మాట్లాడిన అంశాలను చర్చకు రానీయకుండా బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. దేశ ఆస్తులపై కొంతమంది మాత్రమే గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఆరోపించారు. అందులో ప్రపంచ ధనికుల జాబితాలో ఆదాని 609వస్థానంలో ఉన్నటువంటి వారు 2వ స్థానానికి రావడమే అందుకు ఉదాహరణ అన్నారు. ఆదాని ఆస్తులకుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. మోడీ మిత్రుడైన ఆదాని ప్రపంచ వ్యాప్తంగా సెల్‌కంపెనీలు, ఏర్పాటుచేసి షేర్ల కుంభకోణం చేశారని మండిపడ్డారు. ఎల్‌ఐసీలు,ఎస్‌బీఐలు కుప్పకూలాయని, విమానాశ్రయాలు, ఓడరేవులు, రక్షణ విభాగం, విద్యుత్ రంగాల్లో ఆదానికి అనుభవంలేకున్నా లక్షలకోట్ల కాంట్రాక్టులు మోడీ ప్రభుత్వం అప్పగించిందని తెలిపారు. ఈవిషయాలపై అడిగితే కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని, వెంటనే సీబీఐ, ఎస్‌బీ సంస్థలతో విచారణ జరిపించాలని ఆమె డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో అదినాయకత్వం పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి

## - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**జఫర్‌గడ్, ఫిబ్రవరి23ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని రఘునాథపల్లి, తిడుగు, తిమ్మంపేట, తమ్మడపల్లి జి, జఫర్‌గడ్ గ్రామాలలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు, సీడీఎఫ్‌నిదులు రూ.3.50కోట్లతో సీసీరోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధికి అధికప్రాధాన్యత ఇస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు పరచని సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నది తెలంగాణ రాష్ట్రంఒక్కటేనని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి దేశప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారని అన్నారు. ఏ రంగంలో చూసినా రాష్ట్రమే ముందు వరుసులో ఉన్నదని, కావాలనే కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటున్నదని అన్నారు. ఒకేరోజు అన్ని గ్రామాల్లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం పండుగ వాతావరణం నెలకొందని, ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇంతపెద్ద కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, పార్టీ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మహేందర్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు శంకర్, సర్పంచ్‌లు బొమ్మినేని శ్రీదేవి, మంద మల్లేశ్, అశోక్, బల్లెపు వెంకట నరసింగరావు, కుమార్, ఎంపీటీసీలు జ్యోతి, రజిత, యాకయ్య, స్రవంతి, మొగిలి, కోఆప్షన్ నజీర్, మార్కెట్ డైరెక్టర్ వరుణ్‌రాజ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రాజు పాల్గొన్నారు.

# గిరిజన మెడికల్ విద్యార్థినిని మానసికంగా హింసించినద్రోహులను శిక్షించాలి



**కొడకండ్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** కెఎంసి ఆస్పత్రిలో సీనియర్ వేధింపులకు తాళలేక జూనియర్ విద్యార్థి ధరావత్‌ప్రీతి ఆత్మహత్యాయత్నంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, ద్రోహులను కఠినంగా శిక్షించాలని జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర సన్నాహక కన్వీనర్ భూక్య శ్రీను నాయక్ డిమాండ్‌చేశారు. ఒక గిరిజన అమ్మాయిపట్ల జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి సీనియర్ విద్యార్థి డాక్టర్ డిగ్రీని రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే గిరిజన విద్యార్థిపట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్‌లను సస్పెండ చేయాలని గిరిజన సమాజం డిమాండ్ చేస్తుం దన్నారు. ధరావత్ ప్రీతి గిరిజన బాలిక ఎన్నో ఉన్నత ఆశయాలతో పట్టుదలతో మెడికల్ విద్య అభ్యసించి పేదప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం తో వైద్యరంగం వైపు అడుగులు వేసి ఎంజీఎంలో జూనియర్‌గా సేవలు చేస్తున్న తరుణంలో సీనియర్ డాక్టర్ ఎన్నో విధాలుగా మానసికంగా చాలారోజుల నుంచి హింస్తున్నా అతని అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదుచేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరిగిందని, సంబంధించిన ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని గిరిజన అమ్మాయికి న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు.




# శ్రీ ఆధ్య డెంటల్ హాస్పటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**రఘునాథపల్లి, ఫిబ్రవరి23ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఆర్వీఎస్ కాంప్లెక్స్ వద్ద రఘునాథపల్లి వాస్తవ్యుడైన డాక్టర్ కౌడగాని పూర్ణచందర్ బీడీఎస్ చేత ఏర్పాటుచేసిన శ్రీ ఆధ్య డెంటల్ ఆస్పత్రిని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్య డెంటల్ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో అనుభవజ్ఞుడైన యువ వైద్యుని చేత ఏర్పాటుచేసిన వైద్యసేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, జిల్లాకాంగ్రెస్‌పార్టీ నాయుకడు మేకల నరేందర్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, తిప్పారపు రమ్య, గుగులోతు కొంరెల్లి, జేరిపోతుల మహేందర్, కౌడగాని సృజన్ పాల్గొన్నారు.

# డ్రాప్ అవుట్‌ల తగ్గింపు పాత్ర గణనీయమైనది

## -జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము



**జనగామ టౌన్, ఫిబ్రవరి23ప్రభాతవార్త :** రాబోయే రోజులలో మన ఊరు మనబడి లాంటి బృహత్తర కార్యక్ర మలతోపాటు డ్రాప్ అవుట్‌ల తగ్గింపు మొదలైన అంశాలలో అన్నిమండల స్థాయిలలో పనిచేస్తున్న సీఆర్‌పీలు, ఎంఐఎస్‌లు, సీవోలు, ఐఇఆర్‌పిల పాత్ర గణనీయమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. జనగామ జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేస్తున్న ఎంఐఎస్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్స న్‌లు(సీఆర్‌పీ)లు, ఐఈఆం పిలతో స్థానిక సెయింట్‌మెరీస్ హైస్కూల్‌లో గురువారం రివ్యూమీటింగ్‌ను క్వాలిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నోడల్ అధికారులు పాల్గొనగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము హాజరై మాట్లాడుతూ సీఆర్‌పీలు, ఎంఐఎస్‌లు, సీఓలు, ఐఇఆర్‌పీలు మండల స్థాయి నుంచి జిల్లా విద్యాశాఖకు అనుసంధానం అవుతూ విద్యాశాఖ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని, రాబోయే రోజులలో ఎలాంటి కార్యక్రమాలలోనైనా మన ఊరు, మనబడి లాంటి బృహత్తర కార్యక్రమాలలో, డ్రాప్ అవుట్‌ల తగ్గింపు మొదలైన అంశాలలో వీరందరి పాత్ర గణనీయమైనదని తెలిపారు. అనంతరం క్వాలిటి కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, సీఎంఓ నర్సింహారావు, ఏఎస్‌వో రమేష్‌లు సీఆర్‌పీలు, ఎంఐఎస్‌లకు, సీవోలకు ఐఈఆర్‌పీలకు వివిధ అంశాలలో సూచనలు చేశారు. అలాగే హాజరైన నోడల్ అధికారుల అందరు వారి వారి మండలాల్లో జరిగే కార్యక్రమాలను తెలియచేశారని, వారి పరిధిలోని ఎంఐఎస్‌లకు, సీఆర్‌పీలకు, సీవోలు, ఐఇఆర్‌పీలకు తగు సూచనలు, సలహాలు చేశారన్నారు.

# కట్కూరులో కంటివెలుగు శిబిరం ప్రారంభం



**బచ్చున్నపేట, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం కట్కూరు స్థానిక హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంను సర్పంచ్ ముశిని సునితరాజు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒరుగంటి శ్రీనివాస్, పార్టీ నాయకులు బావండ్ల కృష్ణంరాజు, గ్రామశాఖ అధ్యక్షులు ముశిని శ్రీశైలం, నాయకులు విదేయ్, రవి, అయ్యాలం, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ ఉద్యోగులకు పేస్కేల్ వర్తింజేయాలని కేటీఆర్‌కు వినతి

గణపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పేస్కేల్ వర్తింజేయాలని గురువారం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు ఉద్యోగుల జాబ్ కమిటీ ఛైర్మన్ ఎస్కే జమీర్ పాషా ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఉద్యోగులకు సేర్ఫ్ మాదిరిగా పేస్కేల్ ఇవ్వాలని, 1972చట్ట ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని, ఎర్నింగ్ లీవ్స్, హెచనఆరన పాలసీ ఇచ్చిన వాగ్వాదం కెరీరన అడ్వానన్స పాలసీ ప్రకారం పదోన్నతులు ఆరు సంవత్సరాలకు సీనీయార్టీ ప్రకారం ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఐకేపి ఉద్యోగులకు ఇచ్చిన మాదిరిగా సుప్రీంకోర్టు అనుసరించిన బేసికన 12శాతం ఈపీఎఫ్ అందజేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మోరే కుమార్ స్వామి, విఠల్, శ్రావణ్, నవీన్, సునీత, శ్రీనివాసరావు, మంగిలాల్, రేణుక, రాజేందర్, భాను ప్రకాష్, సురేందర్, రామచందర్, మానస, నవ్యశ్రీ, రాజశ్రీ, శ్రీకాంత్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి, బిజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

గణపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండలంలో ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ పర్యటన సందర్భంగా మండలంలోని బిజేపి, బిజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిజేవైఎం రాష్ట్ర కార్యవయరగన సభ్యుడు మన మహేష్, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి మాదాసు మొగిలి, బిజేవైఎం నాయకులు బొచ్చు రాజ్ కుమార్, లాదల్ల నరేష్, గుర్రం కుమార్, పత్తెం శివ, బత్తిని ప్రవీణ్, శివరాత్రి సారయ్య ఉన్నారు.

# బిసీ బంధు పథకం అమలు చేయాలి

**-జిల్లా బిసీ సంఘం ప్రధాన కార్యదర్శి విజయగిరి**

మల్హర్‌రావు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసీలకు బిసి బంధు పథకం అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి విజయగిరి సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొయ్యూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో బిసీలు ఎంతోమంది అనేక పోరాటాలు చేశారని, సబ్బండ వర్గాల పోరాటాలతో ఏర్పడిన రాష్ట్రంలో బిసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర సాధనలో బిసి బిడ్డలైన శ్రీకాంత చారి, కానిస్టేబుల్ కిష్టయ్య, పద్మశాలి కులానికి చెందిన యాదయ్యలు ప్రాణాలను సైతం అర్పించారని గుర్తు చేశారు. ప్రభుత్వం బిసీలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. నాయి బ్రాహ్మణ



కులస్థులకు మోడరన్ సెలూన్‌లు మంజూరు చేస్తానని ఒకటి కూడా అమలు చేయలేదన్నారు. యాదవులకు సబ్సిడీ గొర్రెల పంపిణీ 50% అమలు కాలేదన్నారు. కేసీఆర్ ప్రకటనలు పత్రిక ప్రకటనకే వరిపోయాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బిసి బంధు పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని లేకుంటే బిసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.



## కంటి వెలుగు శిభిరం ప్రారంబించిన ఎంపీపీ

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నేత్ర సమస్యల శాశ్వత పరిష్కరం కోసం కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తుంది. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ గుమ్మడి గాంధీ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అందులో భాగంగా మారుమూల గ్రామాలలో సైతం ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఉచిత వైద్య వైద్యం అందించాలని దృఢ సంకల్పంతో ఎన్నో పథకాలు రచించి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని బాధిస్తున్నా నేత్ర సమస్యలను శాశ్వతంగా పరిషకరించే సంకల్పంతో రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బాధితులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి నేత్ర సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్ళజోళ్లను సైతం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతుల తెలిపారు. స్థానిక సర్పంచ్ అనిల్, వైదుయలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి


చంద్రుగొండ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీజేపీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాద్ అన్నారు. చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెంలో బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవినీతి పాలన అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఇప్పటికి రెండు సార్లు మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలతో మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు సిద్దమౌతున్న బీఆర్ఎస్ పార్టీకి తగిన రీతిలో బుద్ది చెప్పాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పంచాయతీల్లో వైకుంఠధామాలు, డంపింగ్ షెడ్లు కట్టుకుంటు వారి ఫోటోలు పెట్టుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు అర్థం అయ్యే రీతిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో నిరంజన్‌దాస్, అమరచంద్ పవర్, గుగులోత్ నీలవర్ణ, గుగులోత్ రాజేష్ నాయక్, మోహన్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## సారేపల్లి నాగశిరోమణికి ప్రముఖుల ఘన నివాళి

చంద్రుగొండ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సారేపల్లి శేఖర్ సతీమణి నాగశిరోమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. చంద్రుగొండలో గురువారం ఆమె దశదిన కర్మలకు పలువురు ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, కాసాని అయిలయ్య, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, ఎంపీపీ పార్వతి, కృష్ణారెడినడ, జెడ్పీటీసీ వెంకటరెడ్డి, పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సారేపల్లి శేఖర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## వాలీబాల్ కిట్లను అందజేసిన నాగా సీతారాములు

సుజాతనగర్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

మండలంలోని గరీబ్‌పే టలోని యువకులకు టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు రెండు వాలీబాల్ కిట్లను అందించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ కరీంపాషా, ఓబీసీ అధ్యక్షుడు కసనబోయిన లక్ష్మణ్, రెడ్డిబోయిన వెంకన్న, నర్సింగ్ బిక్షం, ఉప్పలయ్య, గోగుల మల్లయ్య, యువ క్రీడాకారులు గోంద్రు నవీన్, మదనాల నవీన్, బైకాని పండు, వాగ్దాని బన్ను, అఖిల్, బత్తుల శివ, గండమాల వర్ధన్, తాటికాయల చందు, పూర్ణాచారీ, దగ్గుల శివ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై కులవివక్ష చూపడాన్ని ఖండిస్తున్నాం

**-బిఎస్‌పి నాయకుల డిమాండ్**

కాటారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమారన పిలుపు మేరకు కాటారం మండలకేంద్రంలో బిఎస్‌పి మండల ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్ మాట్లాడుతూ..బహుజన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేపై కుల వివక్షన చూపడం బాధకరమన్నారు. అనారోగ్య కారణాల వల్ల



మరణించిన బిఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణించినట్లు తెలిపారు. కాగా వారి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరుపకుండా అవమానించడం దొర అహంకారానికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలందించిన సాయన్న మరణిస్తే అధికారిక లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించకపోవడాన్ని బిఎస్‌పి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బొడ్డు రాజబాబు, బొడ్డు రాజ్ కుమార్ ప్రకటించారు.

# సింగరేణి క్వార్టర్స్ ప్రారంభించిన మంత్రి కేటీఆర్

భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త
భూపాలపల్లి ఏరియాలోని మంజూర్‌నగర్ సమీపంలో రామప్పకాలనీ వద్ద సింగరేణి ఆధ్వర్యంలో కార్మికుల సౌకర్యం కోసం రూ. 229 కోట్లతో నిర్మించిన 994 డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి పసునూటి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ హాజరయ్యారు. సింగరేణి సంస్థ అత్యాధునికమైన సౌకర్యవంతమైన క్వార్టర్స్‌ను నిర్మించటంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.



సింగరేణి ప్రగతిని ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాధించిన ప్రగతిని మంత్రులకు సీఎండీ శ్రీధర్ వివరించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో, రవాణా, టర్నోవర్, లాభాల్లో అత్యధిక వృద్ది రేటును నమోదు చేసిందని, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం 92 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌లో దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని, రాష్ట్ర అవసరాల రిత్యా సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు 800 మోగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మించనున్నట్లు తెలిపారు. సింగరేణిలో 224 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను పూర్తి చేశామని, పర్యావరణహిత బొగ్గు రవాణ కోసం 54 కిలో మీటర్ల పొడవైన ప్రత్యేక రైలు మార్గంను కొత్తగూడెం సత్తుపల్లి మద్య నిర్మించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం అధ్యక్షుడు బి వెంకట్రావు, నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, ఏఐటియుసి నాయకులు కొరిమి రాజ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, రాష్ట్ర ప్రభుత్వ ఇందన కార్యదర్శి సునీల్ శర్మ, జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, సింగరేణి డైరెక్టర్లు ఎన్ బలరాం, ఎన్‌వికె శ్రీనివాస్, జి వెంకటేశ్వర్‌రెడ్డి, జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఎం సురేష్, భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, జీఎం రమేష్‌బాబు, ఆనందరావు, బసవయ్య, ఏరియా పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే తపాలా సేవలు

**-ఈ నెల 20 నుండి 24 వరకు తపాలా శాఖ పొదుపు ఖాతా మహోత్సవాలు**

**-భద్రాచలం నార్త్ డివిజన్ పోస్టల్ ఇంచార్జ్ ఏఎస్పీ వి.సుచేందర్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తపాలా శాఖ సిబ్బంది గ్రామాలలో ప్రజల ఇంటి వద్దకే వెళ్ళి తపాలా సేవలందించాలని భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇంచార్జ్





ఏఎస్పీ వి.సుచేందర్ సిబ్బందికి తెలిపారు. దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు నందు గురువారం తపాలా శాఖ సిబ్బందితో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 24 వరకు పొదుపు ఖాతా మహోత్సవాలు జరుగుతున్నాయని అందుకు గాను సిబ్బంది గ్రామాలలో ప్రజల ఇంటి వద్దకే వెళ్ళి పొదుపు ఖాతాల గురించి ప్రజలకు వివరించారు.

తెలిపారు. అనంతరం సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పోస్టల్ శాఖ ద్వారా వినియోగదారులకు న్యాయమైన సేవలందిస్తున్నామని, వివిధ రకాల స్కీంలు పోస్టల్ శాఖలో అందిస్తున్నట్లు, ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో ఖాతాలు తెరిచి పోస్టల్ శాఖ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ విధానం అమలులోకి వచ్చిందని, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా రికవరింగ్ డిపాజిట్, టైమ్ డిపాజిట్, పీపీఎఫ్ ఖాతాలో చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో తపాలా శాఖ పొదుపు ఖాతా మహోత్సవ ర్యాలీని సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్‌పీఎం జానకీరాముడు, మెయిల్ వర్సెస్ ఆనందగోపాల్, దుర్గాప్రసాద్, పోస్ట్‌మెన్ కిరణ్, బీపీఎంలు కోటిరెడ్డి, సాగర్, వీరరాఘవరెడ్డి, ఆదిలక్ష్మి, నీరజ, పాషా, వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి -సీఐటీయూ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు ,మినీ టీచర్స్ సమస్యల పరిష్కారం కోసం మార్చి 1,2,3 తేదీలలో తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకురాలు జి.పద్మ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఉన్న యలమంచి సీతారామయ్య భవన్‌లో చర్ల, దుమ్ముగూడెం మండలాల ప్రాజెక్టు కమిటీల సంయుక్త సమావేశం పాయం రాధకుమారి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ నాయకురాలు జి.పద్మ పాల్గొని మాట్లాడుతూ .. అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు, మినీ టీచర్స్‌కు గ్రాడ్యుటీ చట్టం అమలు చేయాలని, కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌ను బలహీన పరుస్తుందని ఆమె విమర్శించారు. మార్చి 1న ప్రాజెక్టు కేంద్రాల వద్ద సమ్మె జరుగుతుందని, 2,3 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వంట వార్పు, దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని, అంగన్‌వాడీ సిబ్బంది అందరూ పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. సీఐటీయూ అనుబంధ అంగన్ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పలువురి నాయకులు ముందస్తు అరెస్ట్

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



భూపాలపల్లి నియోజక వర్గంలో మంత్రుల పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా పోలీసులు పలు పార్టీలకు చెందిన నాయకులను అరెస్ట్ చేశారు. బీజేపీ నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్, సామాల మదుసూదన్‌రెడ్డి, ఆసం సురేష్, బుర్ర సాయి, పృధ్వీకుమార్, సీపీఐ నాయకులు క్యాతరాజు సతీష్, సోత్కు ప్రవీణ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇస్లావత్ దేవన్, బట్టు కర్ణాకర్, అంబాల శ్రీనివాస్, పొనగంటి శ్రీనివాస్, ఐలవేని రమేష్, నగునూరి రజనీకాంత్, మట్టేవాడ సురేష్‌లు ఉన్నారు.

# పార్టీలకు అతీతంగా డబుల్‌బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను పార్టీలకు అతీతంగా పేదలకు కేటాయించాలని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపాలిటి పరిధిలోని పెద్దకుంటపల్లి, వేశాలపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను రాజకీయాలకు అతీతంగా కేటాయించాలని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కోరారు. ఈ సమావేశంలో నాయకులు బట్టు రవి, తుమ్మేటి రాంరెడ్డి, జోరు కృష్ణకాంత్, మందల రఘునాద్‌రెడ్డి, మోతె రమేష్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి -టీడబ్లూజేఎఫ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలతో పాటు డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా టీ డ బ్ల్యూ జే ఎఫ్ అధ్యక్షుడు పూదోట సూరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పాలనలో పేదలకు ఒరిగిందేమి లేదు

### -హాథ్‌సేహాథ్ యాత్రలో డాక్టర్ భూక్య

మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

సకల జనులు పోరాడి సాదించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి మేలు జరుగలేదని, మున్సిపల్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఉమామురళీనాయక్ అన్నారు. గురువారం ఏఐసిసి, పిసిసి కమిటీల పిలుపుమేరకు రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేయడం కోసం హాథ్ సే హాథ్ యాత్రను మండలంలోని అయోధ్య, ముడుపుగల్, భజనతండాలలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే 2024కొత్తసంవత్సరంలో



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో, దేశంలో ఏర్పడుతుందని ఇందిరమ్మ కన్న కలలను సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లిఖార్జునఖర్గే, రేవంత్‌రెడ్డిలు నిజం చేయడానికి అనేక పథకాలను అమలు చేయబోతున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ప్రతి కుటుంబానికి 500లకే గ్యాస్ సిలిండర్, రైతుకు బ్యాంకులో రూ.2లక్షల రుణమాఫి, రైతుకూలీలకు ఆర్థికసాయం, ఉపాధి కూలీలను ఆదుకోవడం ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటే రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కేసిఆర్ పాలనలో, మహబూబాబాద్ ప్రాంతంలోని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ భూకబ్జాలకు పాల్పడుతున్నాడని ప్రశ్నించినవారిపై అనుచరులతో దాడులు చేయిస్తున్నారని ఇలాంటివాటిని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ దుండి శ్రీనివాస్, రవీందర్, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, దేవరం ప్రకాష్‌రెడ్డి,చుక్కల ఉదయ్‌చందర్, తోట శ్రీనివాస్,హెచ్ కృష్ణ, వార్డు కౌన్సిలర్, పట్టణ అధ్యక్షులు గుండా పోతురాజు రాజు, ఖలీల్, వాంకుడోతు వీరేందర్, భూక్య హోంజి, భూక్య శంకర్,విజయలక్ష్మి, స్వర్ణలత, సునిల్,సురేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## చేతన్ పౌండేషన్ సేవలు గొప్పవి
### ఎమ్మెల్యే హరిప్రియ నాయక్




బయ్యారం పిబ్రవరి 23ప్రభాతవార్త:

సమాజసేవే లక్ష్యంగా ఎంచుకుని బడుగు బలహీనవర్గాల కు చేయూత నిస్తూ వారి జీవితాలలో మసకను తొలగిస్తున్న చేతన్‌పౌండేషన్ సేవలు చాలా గొప్పవని చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని ఇల్లందు ఎమ్మెల్యేబానోత్ హరిప్రియనాయక్ అన్నారు.గురువారం మండలంలోని కొత్తపేటలో ప్రవాస భారతీయులు వెనిగళ్లరవి రేణుక దంపతుల అద్వర్యంలో నిర్వహించ బడుతున్న ఈ పౌండేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. గురువారం కొత్తపేటలో చేతన్ పౌండేషన్ ద్వారా పేదలకు దివ్యాంగులకు,మహిళలకు విద్యార్థులకు వివిద వస్తువులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.ఈ పంపిణి కార్యక్రమంకు ముఖ్యఅతిగా వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విదేశాలలో ఎందరో ఉన్నతమైన ఉద్యోగాలు ,పెద్దపెద్ద వ్యాపారాలు చేస్తున్నారని కాని సమాజ సేవ చెయ్యాలనే అభిలాష కలిగిన రవిలాంటి వ్యక్తులు కొందరే ఉంటారని వారి సేవలను కొనియాడారు. కన్నతల్లి లాంటి ఉన్న ఊరును మర్చిపోకుండా ఊరు బాగుకోరు కోడమే గాకుండా పేదప్రజలకు సాహాయం చేసే గుణం ఉండటమే గొప్పతన మన్నారు.ఇంకా పర్యావరణ పరిరక్షణ కోసం కూడా కృషిచేస్తున్న మీ తీరు అబినంద నీయమన్నారు.ఇంకా భవిష్యత్‌లో అనేక సహాయక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.అనంతరం తోపుడు బండ్లు,కుట్టు మిషన్లు,గ్రయిండర్లు,పలు పాఠశాలలకు బేంచీలు, ప్రింటర్లు,స్కూల్‌బ్యాగులు,పరిక్షప్యాడులు,ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలవైస్ యంపిపి తాతాగణేష్,సర్పంచ్ ఇర్పమమత,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి వెంటేశ్వరరావు (డివి) అనిల్‌కుమార్,ప్రాదరావు,ఎన్‌అర్‌ఐ బయ్యారం నివాసీ సంస్థ సభ్యులు బొందలపాటి రమేష్, రాంమోహన్‌రావు, సీతారాములు, వెనిగళ్లవెంకటేశ్వరరావు,బయ్యారం ఉన్నత పాఠశా ఇంచార్జి హెచ్‌యం వట్టంలింగరాజు,సింగారం యుపిఎస్ హెచ్‌యం బిచ్చానాయక్, శ్రీను,రేఖప్పలయ్య,రేపాకుల వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## కొమరారం మండలాన్ని పోరాడి సాధించుకుందాం

ఇల్లెందు, ప్రభాతవార్త :

కొమరారంను మండలంగా ప్రకటించాలని చేస్తున్న దీక్షలు గురువారానికి 23 రోజులకు చేరింది. ఈదీక్షలకు సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా సంఘీభావం తెలిపారు. ఎలుగు శాంతారావు అధ్యక్షత వహించగా, దీక్షల్లో భూక్య పద్మ, బానోతు ద్వాలి, బానోత్ హచ్చి, దరావత్ సుశీల, గుగులోత్ చిలకమ్మ, బానోత్ భాగ్యమ్మ, వాంకుడోత్ కంసేలి, దారావత్ వాలి, దారావత్ లావణ్యలు దీక్షలో కూర్చున్నారు. రాగి జయలక్ష్మి, రాగి విజయ, చిట్టిమల్ల సలోమి, వజ్జ రుకునాదేవి, సోమరాతి గౌరమ్మ, ఎలిమిశెట్టి కౌసల్య, గుగులోతు కమల, కాంపాటి సువార్త, మోడెం పద్మ, వాంకుడోత్ లోక్మ, కుంబోజు మాధురి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టీఏ శ్రీరామ్, ఎఫ్‌ఏ గుర్రం వెంకన్న, దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేశారు.

## ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం



డోర్నకల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు.గురువారం మండలంలోని బొడ్యాతండా దేవుజానాయక్, పకీరుతండా పార్టీ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ తల్లి ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలునాయక్, సర్పంచ్ గుగులోతు సునితవీరన్న,ఉపసర్పంచ్ నందునాయక్,రాయల వెంకటేశ్వర్ రావు, రామనాథం,కాడెం బాబు,వెంకన్న,నండూరి బాబు,కిషన్, సుబాన్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అథ్లెటిక్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆదేశానుసారం మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఉదయం 10.30గంటలకు నేడు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలు సజావుగా సాగేందుకు రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ హైద్రాబాద్ తరుపున ఒక అబ్జర్వర్, వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ తరుపున ఒక అబ్జర్వర్ వస్తున్నట్లు పెర్కొన్నారు. ఈ ఎన్నికలలో అథ్లెటిక్ సీనియర్ క్రీడాకారులు, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు,అథ్లెటిక్స్‌కు శిక్షణ ఇచ్చే శిక్షకులు, ప్రైవేట్ హాస్టళ్లలో విధులు నిర్వహించే వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని తమ ఓటుహక్కును వినయోగించుకోవాలని కోరారు.

## గిరిజన విద్యార్ధికి న్యాయం చేయాలి



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

వరంగల్ కెఎంసి కళాశాలలో సీనియర్ వేదింపులు తాళలేక గిరిజన విద్యార్ధి అయిన దారావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని దానికి బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా సేవాలాల్‌సేన అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సీనియర్ వైద్యవిద్యార్థి సైఫ్ వేదింపులు భరించలేక ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వెంటనే అతన్ని బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారిగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు చరణ్‌నాయక్, రాంబాబునాయక్,రవినాయక్,దిలీప్‌నాయక్ తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి వాయిదా

మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

నేడు జరుగబోయే దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిని అనివార్య కారాణాల వల్ల రద్దుచేసి మరల వచ్చేవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా మహిళా శిశు,దివ్యాంగుల,వయోవృద్దుల సంక్షేమ అధికారి నర్మద ఒక ప్రకటనలో తెలిపారు. కావున దివ్యాంగులు ఈ విషయాన్ని గమనించి నేడు ఎవరు కూడా ప్రజావాణికి రావొద్దని సూచించారు.

## గ్రామాల అభివృద్దే కేసిఆర్ ధ్యేయం



మరిపెడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడంతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం భూక్యతండా, చిల్లంచర్ల,బోడతండాలలో అంతర్గత సిసిరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో సిఎం కేసిఆర్ 500జనాభా కలిగిన తండాలను గ్రామపనంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నిగ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే బంగారు తెలంగాణకు బాటలు వేయవచ్చని అన్నారు. కాలేశ్వరం జలాలతో డోర్నకల్ నియోజకవర్గం రైతులు మూడుపంటలు పండించి ఆర్థికంగా స్థిరపడ్డారన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణారాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, వైస్ ఎంపిపి అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు భూక్యసేవ్యానాయక్, ఎంపిటిసి భూక్యజ్యోతిరాంమూర్తి,, ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, వెంకన్న,బాలాజీ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

మరిపెడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



మండలంలోని తాళ్లఐకల్ గ్రామంలో గురువారం తొర్రూరు ఎక్సైజ్‌శాఖ టాస్క్‌ఫోర్స్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2క్వింటాళ్ల నల్లబెల్లం, 500లీటర్ల బెల్లంపానకాన్ని ద్వంసంచేసి అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి స్థానిక తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు మధువర్మ, తిరుపతి,ఎక్సైజ్ పోలీసులు సంజీవరావు,శ్రావణ్,వెంకటేశ్వర్లు,సోమేశ్వర్,పాష,వీరమల్లు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ మినీ పార్కుల ప్రారంభం

మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



మున్సిపాలిటీ కేంద్రంలోని 36వ వార్డులో రెండు చిల్డ్రన్ మినీ పార్కులున కౌన్సిలర్లు బి.నీరజరరెడ్డిధర్మన, బి.అజయ్‌సారధిలు గురువారం ప్రారంభించారు. వార్డులోని రోడ్లు, గ్రీన్‌ల్యాండ్‌లను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామన్నారు. వార్డును అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు డ్రా పద్ధతిలో అర్హులకు అందించామన్నారు. 36వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో గాదె శ్యాంప్రసాద్, భూక్య ప్రవీణ్, మెతుకు కుమార్, సింగం విష్ణు, వీరమల్ల మహేష్, చిలుముల విజయ్,నూనావత్ బాలు,శారధ,నేరేళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతిని హింసించిన దోషులను శిక్షించాలి

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త



వరంగల్ కెఎంసిలో దారావత్ ప్రీతిని మానసికంగా హింసించిన దోషులను కఠినంగా శిక్షించాలని గిరిజన మండల సమన్వయ కమిటీ అధ్యక్షుడు జైసింగ్ డిమాండ్ చేశాడు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వైద్యరంగంవైపు అడుగులు వేసిన ప్రీతిని ఒ సీనియర్ వైద్యుడు వేదిస్తుంటే కెఎంసి కళాశాల అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. సదరు వైద్యునిపై సత్వరమే చర్యలు తీసుకొని గిరిజన విద్యార్థికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

నర్సింహులపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



నూతన యాజమాన్య పద్దలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. గురువారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో రైతుల వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......ప్రస్తుతం వరిపంటలో జింక్‌లోపంతోపాటు వరి అగ్గితెగులు, మొక్కజొన్నలో మొగి పరుగు వంటి తెగుళ్ళు కన్పిస్తున్నాయన్నారు. ఈ క్రమంలో సిఫారస్ మేరకు ఎరువులు, పిచుకారి మందులు వాడుకోవాలని సూచించారు. రైతులు యూరియాకు బదులు నానో యూరియా వాడకంపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో బొబ్బ సామిరెడ్డి, రైతులు పులిచింత రవీందర్ రెడ్డి, రామారావు, వెంకన్న, సంతోష్, వెంకటేశ్వర్లు, పద్మ, ఏఈఓలు మౌనిక, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పరిషత్ ఇన్‌చార్జీగా ఎంఏ జలీల్

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపంచాయితీ పరిషత్ ఇన్‌చార్జీగా మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎంఏ జలీల్‌ను నియమించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆల్‌ఇండియా పంచాయితీ పరిషత్ ఫౌండర్ బలవంతరాయ్ మెహత జయంత్తి సందర్భంగా ఈనెల19న డిల్లీలో ఆల్‌ఇండియా పంచాయితీ పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించగా అఖిల భారతపంచాయితీ పరిషత్ అద్యక్షులు, మాజీకేంద్ర హోంమంత్రి సుభోదకాంత్ సహయ్ అద్యక్షతన, ఆదేశాల మేరకు నియమించి నియామక పత్రాన్ని అందించారన్నారు. మెహత ఆశయాల సాధన కోసం, ఆంద్రప్రదేశ్‌లోని పంచాయితీ పరిషత్‌ల అభివృద్ధికి కృషి చేస్తామని అందుకు అందరి సహకారం అందించాలని కోరారు. నియామకం చేసిన ందుకు, అందుకు సహకరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

నకిరేకల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:

గ్రామానికి చెందిన కందికంటి సైదులుకి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనె తపన వున్నపడికి, కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్యా కోచింగ్ ఫీజ్ కట్టలేని స్థితిలో బిజిఆర్ తానే స్వయంగా సంప్రదించగా తక్షణమే కోచింగ్ రూ. 10వేలు చెల్లించిన బిజిఆర్ అనంతరం బిజిఆర్ మాట్లాడుతూ ఉద్యోగం సంపాదించాలనే తపన వుండి, కోచీంగ్ ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్న పేద విద్యార్థులు నన్ను సంప్రదిస్తే తప్పకుండా సహాయం చేస్తానని బిజిఆర్ అన్నారు.

## ఆదరణకు నోచుకోని దేవాలయాలు

### -పిసిసి సభ్యులు లకావత్ లక్ష్మినారాయణ

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందాయని టిపిసిసి సభ్యుడు లకావత్ లక్ష్మి నారాయణ అన్నారు. మండలంలోని నంచారిమడూరు గ్రామంలో వేణుగోపాలస్వామి దేవాలయం, శివాలయం పునప్రతిష్ట కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఆధరణకు నోచుకొని కాకతీయుల నాటి దేవాలయాలు ఉన్నాయని వీటి అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. మోదీ పాలనలో దేశం అభివృద్ధిలో వెనుకబడిందని, అంబాని,అదాని వంటి కార్పోరేట్ శక్తులకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అధ్వన్నంగా పాలన సాగిస్తున్నారని గులాబినేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారని, రానున్న భవిష్యత్ కాంగ్రెస్‌దే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి, జాటోతు రవినాయక్, దీకొండ మధుగౌడ్,నరేందర్‌రెడ్డి,లక్యనాయక్, వెంకటాచారి, అశోక్‌రెడ్డి, అనిల్, మల్లేష్, నవీన్,రాజు,విష్ణు,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికో విద్యార్ది ప్రీతికి న్యాయం చేయాలి : బిజేవైఎం

నెల్లికుదురు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త




వరంగల్ మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువుతూ,వరంగల్ ఎంజిఎంలో వైద్యంలో విదులు నిర్వహిస్తున్న క్రమంలో సీనియర్ విద్యార్థుల వేదింపుల తాళలేక ప్రీతి ఆత్మహత్యానికి పాల్పడిందని, ప్రభుత్వం ప్రీతికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతనిధి,మండలంలోని రత్తిరాంతండ ఎంపిటీసి గుగులోతు మదన్‌లాల్ డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.....ఆత్మాహత్యకు దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతీకి ఏమి జరిగినా ప్రభుత్వమే బాద్యత వహించాలన్నారు. ప్రీతిని వేదించిన సీనియర్ విద్యార్థిపై వేటు వేయ్యడంతోపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్, సూఫరిన్‌డెంట్లను తక్షణమే సస్పెండ్ చేయాలని, హైద్రాబాద్ నిమ్స్‌కు తరలించిన కారణాలను తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు, ఇనుగుర్తి బిజేపి మండల పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, దేవరాజ్, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రావుల రాజేష్, జిల్లా నాయకులు సురేందర్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ముస్తఫా, బిజేవైఎం మండల ఉపాధ్యక్షులు సాయి గౌడ్, రత్తిరాంతండ గ్రామపార్టీ అధ్యక్షులు రాంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్పవల్లి స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

నెల్లి ఫౌండేషన్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరానికి గాను జెడ్‌పిహెచ్‌ఎస్ కొండమల్లేపల్లి పాం శాలలో 8,9,10వ తరగతులకు చెందిన 12మందివిద్యార్థినిలుఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాద్యాయుడు మంద సత్యనారాయణ తెలిపారు. 8వ తరగతిలో 4గురు, 9వ తరగతిలో 4గురు, 10వ తరగతిలో 4గురు ఎంపి కయ్యారని అన్నారు. ఇందుకు సహకరించిన ఉపాద్యాయుడు డి.సైదానాయక్‌ను ఈ సందర్భంగా హెచ్‌ఎం అభినందించారు. అనంతరం హెచ్‌ఎం బాలికలకు చెక్కులను పంపిణి చేసి , ఫౌండేషన్ సంస్థకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదా వాక్యానాయక్,నర్సింహ, సిహెచ్ శ్రీనివాసులు, లింగారెడ్డి, సూర్య ,సౌజన్య, కవిత, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నెల్లికుదురు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో గ్రామ యూత్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో మృతురాలు పిడుగు కేతమ్మ కుటుంబాన్ని పరామర్శించి, రూ.10వేల 5వందలను అర్ధిక సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పిడుగు రాము, చెన్నబోయిన శ్రీనివాస్, కిరణ్, రవీందర్, ఉపేందర్, చంటి, అశోక్, రమేష్, మజీద్, శ్రీకాంత్, ఈశ్వర్, రాజు, ముత్తయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ సులేమాన్ షా వలి

దేవరకొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ సులేమాన్ షా వలి(చిన్నదర్గా) అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని హజ్రత్ సులేమాన్ షావలి ఉర్సు ఉత్సవం సందర్భంగా గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దర్గా ఎంతో ప్రాముఖ్యత కలిగినదని , చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కులమతాలకతీతంగా భక్తి శ్రద్దలతో దర్గాను దర్శించుకుంటున్నారని అన్నారు. దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని రవీంద్రకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,డిఎస్పీ నాగేశ్వర్‌రావు, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్, వెంకటేష్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, సిఐ శ్రీనివాసులు, వాడిత్య దేవేందర్, ఉస్మాన్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రసన

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రామానికి చెందిన చిట్యాల సైదులు -మమత దంపతుల కుమారుడు చిట్యా వేదాన్స్‌కు అంగన్‌వాడీ టీచర్ కల్పన ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానయ్యగౌడ్, అంగన్‌వాడీ సిబ్బంది నవ్య, అండాలు, శివాని, లక్ష్మి, ముత్తమ్మ, గంగమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధిహామీ సామాజిక తనిఖీపై గ్రామసభ

గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక గ్రామ పంచాయతి ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. వారం రోజుల పాటు గ్రామపంచాయతి పరిధిలోని ఆవాస ప్రాంతల్లో సోషల్ ఆడిట్ బృందం చేపట్టిన తనిఖీ అనంతరం వాటిపై చరి ్చంచేందుకు నిర్వహించిన గ్రామసభకు ప్రజలు పలచగా హాజరు కావడంతో సభ వెలవెలబోయింది. కోవిడ్ తర్వాత తొలిసారిగా మూడు సంవత్సరాల కాలానికి ఉపాధిహామీ పనులపై మండల వ్యాప్తంగా చేపట్టిన తనిఖీలో భాగంగా గూడూరు పంచాయతి పరిధిలో కూడా ఈ ప్రక్రియ చేపట్టారు. పంచాయతి పరిధిలో రూ. 1.21 కోట్లతో చేపట్టిన 147 పనులపై ఈ తనిఖీ జరిగింది. వైకుంఠధామం, పల్లెప్రకృతి వనాలు, ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, డంపింగ్‌యార్డు, రైతువేదిక నిర్మాణాలు, మొక్కలు నాటే కార్యక్రమం, నర్సరీల నిర్వ హణకు సంబంధించి చేపట్టిన పనులను సామాజిక తనిఖీలో ఇంటింటికి తిరిగి కూలీలను కలిసి వివరాలు సేకరించారు. ఇజిఎస్ అధికారులు అందజేసిన మస్టర్ల ఆధారంగా చేపట్టిన పనుల వివరాలను సేకరించారు. కొన్ని పనులకు సంబంధించి ఎంబి రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించినట్లు గ్రామసభలో వెల్లడించారు. మృతుల పేరుమీద కూడా మస్టర్లు వేసి ఉండడంపై అధికారుల వివరణ అడిగారు. పశువులు, మేకల షెడ్ల నిర్మాణాలు, సిమెంట్ కళ్లాల నిర్మాణాలు కూడా నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినట్లు గుర్తించిన దానిపై గ్రామసభలో ఆడిట్ బృందం ప్రశ్నించింది. ఆడిట్ బృందం వెల్లడించిన పలు అభ్యంతరాలపై సర్పంచ్ రమేష్ నాయక్, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, టిఎ హరికృష్ణ తమ వివరణ ఇచ్చారు. ఈ గ్రామసభలో సోషల్ అడిట్ ఎస్ఆర్పీ మౌనిక, డిఆర్‌పి రాజు, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామి, వార్డు సభ్యులు రవి, యాకయ్య, భద్రాసింగ్‌లతో పాటు నూకల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్‌పై ఫిర్యాదులపై ఆర్డీఓ విచారణ



గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

గూడూరు తహసిల్దార్ అశోక్ కుమార్‌పై ఎన్టీవిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ చేసిన లిఖితపూర్వక ఆరోపణలపై మహబూబాబాద్ ఆర్డీఓ కొము రయ్య గురువారం విచారణ జరిపారు. తహసిల్దార్‌పై పలు ఆరోపణలు చేస్తూ రామన్ననాయక్ మూడు మాసాల క్రితం జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన విశయం తెలిసిందే. కాగా ఈ వ్యవహారంపై కొనసాగుతున్న అధికారుల విచారణలో భాగంగా గురువారం కూడా విచారణకు హాజరు కావాలంటూ ఈనెల 7న రామన్ననాయక్‌కు ఆర్డీఓ కార్యాలయం నుండి నోటీసు జారీ చేసారు. ఈ క్రమంలో గురువారం ఆర్డీఓ కొమురయ్య తహసిల్‌కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ ఛాంబర్‌లో విచారణ చేపట్టారు. ఆర్డీఓ ముందు హాజరైన రామన్ననాయక్‌ను అతను ఫిర్యాదు చేసిన అంశాల వారీగా ప్రశి ్నంచి వివరాలు సేకరించారు. తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆరోజు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఆర్డీఓ కేవలం రామన్న నాయక్‌తో మాత్రమే మాట్లాడి వెళ్లిపోయారు. అయితే రామన్న నాయక్ చేసిన ఆరోపణలకు సంబంధించి ఇంకా పూర్తి స్థాయిలో తమకు ఆధారాలు సమర్పించాలని ఆర్డీఓ ఈ సందర్భంగా కోరినట్లు తెలిసింది. ఆర్డీఓ విచారణ అనంతరం రామన్ననాయక్ విలేకరులతో మాట్లాడుతూ తహసిల్దార్‌పై తాను 20 అంశాలపై చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో తనకు న్యాయం జరగపోతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చేది భారతీయ జనతా పార్టీనే

## కుటుంబ పాలన అంతం చేద్దాం..ప్రజా సంక్షేమ అభివృద్ధి కొరకు పాటుపడుదాం




కొత్తగూడ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చేది భారతీయ జనతా పార్టీననీ, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం చేద్దాం. ప్రజా సంక్షేమ అభివృద్ధి కొరకు పాటుపడుదాం అని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ, రాష్ట్ర రీసెర్చ్ నాయకులు భూక్య రాజులు అన్నారు. గురువారం మండలంలోని సాధిరెడ్డిపల్లి శక్తి కేంద్రం పరిధిలో ప్రజాగోస బిజేపి భరోసా కార్నర్ మీటింగ్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వాసం మునేందర్ అధ్యక్షతన నిర్వహిచారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేపని గుర్తుచేశారు. కానీ మన కేంద్ర ప్రభుత్వం ఆధార్ లింక్ చేసి అవినీతిని అడ్డుకున్నారని చెప్పారు. రైతుల ఖాతాల్లోనే పీఎం కిసాన్ నిధులు వేస్తున్నామని, దీంతో అవకతవకలకు ఆస్కారం లేకుండా పోయిందని తెలిపారు. నిధులు నేరుగా లబి ్ధదారులకే ఇస్తుండటంతో అవినీతి పరులకు కడుపు మండుతుందని విమర్శించారు. తెలంగాణలో అవినీతి రహిత పాలన అందించేందుకు భారతీయ జనతా పార్టీ సిద్దంగా ఉందని స్పష్టంచేశారు. పేదలను దోచుకునేవారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. బిజేపికి వ్యతిరేఖంగా కొన్ని దృష్టశక్తులు ఏకమయ్యాయని, అవినీతిపరులు ఒక్కటయ్యేందుకు ప్రత్నిస్తున్నారని ఆరోపాంచారు. బీజేపీ కార్యకర్తలు బూత్ స్థాయికి వెళ్లాలని కోరారు. పోడు భూముల పేరుతో ఓట్ల రాజకీయాలకు పూనుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 2,845 గ్రామపంచాయితీల నుంచి 4,14,353 దరఖాస్తుల వరకు ప్రభుత్వానికి వచ్చాయి, ఆ భూమి చేసుకుంటే సుమారుగా 12,46,846 ఎకరాలుగా ఉంది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిందంటే పోడు భూములకు పట్టాలిస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి భూపతి తిరుపతి, జిల్లా నాయకులు మాలోత్ రావోజి, మండల ప్రధానకార్యదర్శి తోటకూరి మధు, ములుగు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు చందా మహేష్, ములుగు జిల్లా దళిత మోర్చి ప్రధానకార్యదర్శి గద్దల రఘు, యువజన మోర్చా జిల్లా కార్యదర్శి వజ్జ రవి, మండల యువజన మోర్చ కొట్టే శ్రీనం, యాకయ్య, మంచాల సారన్న, ఈక రామయ్య, పొనుక కొమ్మక్క, వట్టం రత్నం, మలకం ముత్తయ్య, వట్టం లక్ష్మయ్య, వాసం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అడవుల్లో మోదుగు అందాలు

గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



అడవుల్లో మోదుగు పూల అందాలు కనువిందు చేస్తున్నాయి. విరగబూసిన పూలతో కళకళలాడుతున్న మోదుగు చెట్లు కొత్త అందాలను ఆరబోస్తున్నాయి. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మోదుగు చెట్లు పూతకొస్తాయి. శిశిర రుతువులో చెట్లన్నీ ఆకులు రాలి కొత్త చిగురులు వేస్తుంటాయి. కొత్తగా పూత పూస్తుంటాయి. అడవుల్లో, గ్రామాల శివారులు, చెరువు కట్టలు, రోడ్ల వెంట విస ్తృతంగా ఉండే మోదుగు చెట్లు కూడా ఈ రుతువులో ఆకులు రాలి పూలు పూస్తాయి. రంగుల్లో మునిగి తేలే హోళీ పండుగ వేళ విరగబూసిన మోదుగు పూలను ఒకప్పుడు రంగులుగా తయారు చేసుకొని చల్లుకునేవారు. ఇప్పుడన్నీ కెమికల్ కలర్ పౌడర్స్ రావడంతో అందరూ సహజమైన రంగుల వాడకానికి దూరమైన విశయం తెలిసిందే. పలు రంగుల సమ్మేళితంగా ఉండే మోదుగు పూలు ప్రస్తుతం అన్ని చోట్ల చూపరులకు కనువిందు చేస్తున్నాయి. సహజంగా పెరిగి ఈ సీజన్‌లో పూల సోయగాలను అందిస్తున్న మోదుగు చెట ్ల గురించి తెలియని వారు ఉండరు. నెలరోజుల పాటు విరగబూసి కనిపించే మోదుగు పూల అందాలను మనం కూడా ఆస్వాదిద్దాం.

## మానవత్వం చాటుకున్న సామాజికి కార్యకర్త కుమ్మరి నారాయణ

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయి గూడెం గ్రామానికి చెందిన అనాధ మహిళ పాగే బక్కక్కకు భోజనం ఏర్పాటు చేశారు. పాగె భక్కక్క తల్లిదండ్రులను కోల్పోయి అనాధ ఒంటరి మహిళగా జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో భోజనం లేక ఆకలితో ప్రతీ రోజు పస్తులు ఉంటుంది అని సామాజికి కార్యకర్త అన్నారు. ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఆమెను ఆదుకోవాలని ఆయన కోరారు.



## 25న ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :

28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరికి ఈనెల 25, 27తేదీలలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించనున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. 25నాడు ఉదయం 11గంటల నుంచి ఒంటిగంట వరకు 81, 79వ తరగతి గదులలో వ్యాసరచన నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా 27వ తేదీనాడు 79, 81తరగతి గదులలో ఉదయం 11గంటల నుంచి ఒంటి గంట వరకు ఉపన్యాస పోటీలు నిర్వహించబడుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి ఉన్నవిద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ వైపే పొత్తుల అడుగులు

## రాష్ట్రంలో బిజెపిని కాలు మోపనివ్వం.. సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్**

బిజెపికి వ్యతిరేకంగా తెలంగాణ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గట్టిగా పోరాడుతున్నాడని, బిజెపిని అడ్డుకోవడం కోసమే జాతీయ పార్టీ బిఆర్ఎస్‌ను కెసిఆర్ స్థాపించారని, ఇద్దరి ప్రధాన శత్రువైన బిజెపిని రాష్ట్రంలో కాలుమోప నివ్వమని వచ్చె ఎన్నికల్లో తాము బిఆర్ఎంతోనే పొత్తుపెట్టుకునే అవకాశాలే మెండుగా ఉన్నాయని సిపియం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడి అర్థిక వ్యవస్థను చిన్నా బిన్నం చేస్తున్నాడని తన మిత్రుడైన గౌతమ్ అదానికి దోచిపెట్టె పనిలోనే ఉన్నాడని ఆరోపించాడు. జాతీయ సంపదను అదానికి కట్టబెట్టేందుకే మోడి కుట్రలు చేస్తున్నాడని ఈకుట్రలను ప్రపంచ పరిశోదన సంస్థలు హిడెన్ బర్గ్ గుట్టురట్టుచేసిందని తెలిపాడు. ప్రంచవ్యాప్తంగా అన్నికాంట్రాక్టులు అదానికే ఇప్పించడం వలన దేశంలో అదాని ఆస్తులు 3ఇంతలు పెరిగాయని దీంతో 3వస్థానంలో నిలబడిన అదానికి ఒక్కసారిగా కుప్ప కూలిపోవడంతో 49వ స్థానంకు పడిపొయ్యాడని ఫలితంగా సామాన్యప్రజలకు చెందిన 20లక్షల కోట్లు ఆవిరయ్యాయని అన్నారు. అదానీ అక్రమాలను బయట పెట్టెవారిని మోడి బెదిరిస్తున్నాడని చివరికి జర్నలిస్టులను కూడా వదిలిపెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశాడు. సుప్రీంకోర్టు స్పందించడంతో పార్లమెంటు జాయింట్ కమిటి వెయ్యడానికి ముందుకువచ్చారని ఈఅవినీతి, మోడి ,బిజెపి మెడకు చుట్టుకోవడం ఖాయమని వచ్చెఎన్నికల్లో దీని ప్రభావం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి తీరుపట్ల వీరభద్రం అగ్రహం వ్యక్తం చేశాడు బండి సంజయ్ ప్రజాసమస్యలపై పోరాడితే అభ్యంతరం ఉండదని కాని ప్రజలల్లో మతోన్మాదంను రెచ్చగొట్టెపనిలోనే ఉన్నాడని, సచివాలయం గుమ్మటాలను. మశీదులను నేలమట్టం చేస్తానని వివాదస్పదవ్యాఖలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టుతున్నాడని కాని రాష్ట్రంలో బిజెపి అటలు సాగనివ్వమని అన్నారు. దేశంలో రాహుల్‌గాందీ చేపట్టిన పాదయాత్ర కొంతమేరకు ప్రభావం చూపే అవకాశం ఉందని అబిప్రాయపడ్డారు. ఏప్రిల్ 27న సియం కెసిఆర్, దేశంలోని ప్రతిపక్షాల సియంలను వివిద పార్టీతో బారి ఎత్తున సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నాడు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ, బిజెపిని చీల్చిచండాల్సి ందిపోయి దానిపై కేంద్రీకరణకంటే బిఆర్ఎస్ కెసిఆర్‌పైననే దాడి ఎక్కువగా పెడుతున్నదని అన్నిపార్టీలలో ఎన్నికల వాతావరణం కన్పిస్తున్నదని తమ పార్టీ ప్రజలల్లో చైతన్యం నింపడానికి వివిద సమస్యలను లేవనెత్తుతూ మార్చి 17నుండి 31వరకు వివద యాత్రను కొనసాగిస్తామని 3బాగాలు రాష్ట్రంలో ఈయాత్ర సాగుతుందని, ప్రారంభం 17న వరంగల్ హన్మకొండలలో బారిబహిరంగసభ 25వేలమంది సభ జరుతుందని ఈ సభకు జాతీయకార్యదర్శి సీతారాం ఏచూరి హాజరౌతారని తెలిపారు. వరంగల్ నుండి ఒకయాత్ర, నిర్మల్ నుండి, అదేవిదంగా నాగర్‌కర్నూల్‌అచ్చంపేట నుండి ఈ యాత్రలు సాగుతాయని 31న ఈ మూడు యాత్రలు హైదరాబాద్‌కు చేరుకుంటాయని ఈ యాత్రలను ప్రజలు విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపియం కేంద్రకమిటి సభ్యులు జి నాగయ్య,సిపియం జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోలీడర్ సూర్నపుసోమయ్య, అకులరాజు గునిగంటి రాజన్న శెట్టివెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపర్చాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక




**మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:**

అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులలో, గర్భిణి స్త్రీలలో పౌష్టికాహార లోపాన్ని నిరోదించేందుకు సమిష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 1435అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని వాటిలో అద్దె చెల్లించేవి 463కేంద్రాలు ఉన్నాయన్నారు. వేయింగ్ స్కేల్స్ అన్ని కేంద్రాల్లో తప్పనిసరిగా ఉండేవిధంగా అధికారులు ప్రజాప్రతినిదుల సహాకారం కాని, దాతల సహాయం కాని కోరాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల వివరాల నివేధిక ఇవ్వాలని అదేవిధంగా ఖాళీ వివరాలను కూడా సమర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై అధికారులు నివేదిక ఇవ్వాలని, సిబ్బంది పనితీరును గుర్తించి ర్యాంకింగ్‌ను బట్టి వారిని సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మహిళా శిశుసంక్షేమశాఖ అధికారి నర్మద, డాక్టర్ రాజ్‌కుమార్, మురళీధర్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహబూబాబాద్, గూడూరు, డోర్నకల్,మరిపెడ,తొర్రూరు సిడిపివోలు నిలోఫర్ అజ్మి, డెబోరా, ఎల్లమ్మ, శిరీష,హైమావతి, పోషణ అభియాన్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరి వికాస్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి : పీఓ

**ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 23 ,ప్రభాతవార్త:**

గిరి వికాస్ దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో పీవో అంకిత్ గిరి వికాస్ పథకం అమలుపై పూర్వ వరంగల్ జిల్లా డీఆర్‌డిఏ అధనపు ప్రాజెక్టు డైరెక్టర్‌లు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు మరియు డివిజనల్ ఇంజనీర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఫెండింగ్‌లో ఉన్న అన్ని ధరఖాస్తులను వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశిరారు. జిల్లాల వారిగా బడ్జెట్ కేటాయింపులు, భక్తుల వివరాలు, దరఖాస్తు దారుల సంఖ్య, భూగర్భజలశాఖ నుంచి జ్యూయాలజిస్టు నుంచి సర్వే వివరాలును అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల అంచనాల వివరాలు మరియు మంజూరు చేయబడిన బోరు బావుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్‌పిడిసిఎల్ ద్వారా డిమాండ్ నోటీసుల వివరాలు, చెల్లింపులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.అటవీ సమస్యల కారణంగా దరఖాస్తులు ఏమైనా ఫెండింగ్‌లో ఉంటే తదుపరి చర్యలు తీసుకోవడానికి వివరాలతో కూడిన జాబితాను ఐటిడిఏకు పంపాలని అధికారులకు సూచించారు. గిరి వికాస్ పథకం అమలుకు వివిధ శాఖలైన భూగర్భ జలాలు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ, విద్యుత్‌శాఖ అధికారులంతా సమన్వయంగా పని చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో వసంతారావు, పిహెచ్ఓ భారతి, ఎన్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేష్, ఏపిడి వెంకట నారాయణ, సాయి చరణ్, డిఇ జాటోత్ హర్జి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి వేలిని కొరికేసిన కోతులు



**కురవి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:**

ఒ చిన్నారి బ్రొటనవేలును కోతులు కొరికేసిన సంఘటన కురవి మండలంలోని మొద్దులగూడెంలో గురువారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. ఉదయం తల్లి చిన్నారిని ఊయలతొట్టిలో పడుకోబెట్టి తన పనుల్లో నిమగ్నమైంది. ఈ క్రమంలో కోతులు ఒక్కసారిగా ఊయాలలోకి వచ్చి చిన్నారి బ్రొటనవేలిని పూర్తిగా కొరికిపాశాయి. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు చిన్నారిని హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇలాంటి సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ గ్రామస్థులు భయభ్రాంతులకు లోనయ్యారు. గ్రామంలో కోతులు,కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువైందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కేటీఆర్ రాకతో గణపురం గులాబీమయం

## కేటిఆర్‌కు స్వాగతం పలికేందుకు తరలి వచ్చిన కార్యకర్తలు

## మండలంలో తహశీల్దార్, గురుకుల భవనం ప్రారంభం

## మండలంలో పోలీసుల భారీ భద్రత

**గణపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాకతో గణపురం మండలం గులాబీమయంతో మారింది. ఉదయం నుండే బిఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంతో కేటిఆర్ రాకకు స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. శంషాబాదన ఎయిర్‌పోర్ట్ నుండి ఉదయం 10:45నిమిషాలకు హెలికాప్టర్‌లో గణపురం చేరుకున్న కేటిఆర్‌కు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్‌పి సురేందర్ రెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కేటిఆర్‌కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా, మండల నాయకులు కేటిఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి సెల్ఫీలు దిగి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మండలకేంద్రంలో కోటి 20లక్షలతో నూతనంగా నిర్మించినటువంటి తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వెళ్గఆ తెలంగాణ సాంస్కృతి సాంప్రదయాలతో కోలాటాలు, బతుకమ్మ పాటల మధ్య కేటిఆర్‌కు స్వాగతం పలుకగా కార్యాలయాన్ని ప్రారంభించి తాసీల్దార్ సతీష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గాంధీనగర్‌లో నాలుగు కోట్ల రూపాయలతో బీసీ బాలికల గురుకుల భవనాన్ని కేటిఆర్ మంత్రులతో కలిసి ప్రారంభించారు. మంత్రి కేటిఆర్ రాకతో మండలం గులాబీ మయం కావడంతో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మండలంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య, శాంతి భద్రతలకు ఆటంకం కల్గకుండా జిల్లా ఎస్‌పి సురేందర్ రెడ్డి, పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో కేటిఆర్ పర్యటనను విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గండ్ర పద్మ, ఎంపిపి కావటి రజిత, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొలసాని లక్ష్మీనరసింహ రావు, పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోట్ల నగేష్, గణపురం, చెల్పూర్ సర్పంచ్‌లు నారగాని దేవేందర్ గౌడ్, నడిపెల్లి మధుసూదన రావు, ఎంపిటీసీలు మోటపోతుల శివశంకర్, మారగాని సరస్వతి, అశోక్, మండల నాయకులు ఉడత సాంభయ్య, మోతే కరుణాకర్ రెడ్డి, ఐలోని రామచంద్ర రెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్, బోయిన సాంభయ్య, బత్తిని శంకర్ గౌడ్, గాజర్ల రాజు, వీసం భరత్ రెడ్డి, ఎండి ఆసీఫ్, మార్క సాయి, మండల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణ విషయంలో మోసం బిజెపి చేస్తుంది

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 23:**

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దినేష్ అన్నారు. ఈ సంధర్బంగా గురువారం మండల కేద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ పాదయాత్రలో బాగంగా కొత్తకొండ వీరభద్రుని గ్రామానికి చేరుకుని ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి ఎస్సీ వర్గీకరన బిల్లు ప్రవేశ పెట్టలేదని అన్నారు. వచ్చేనెల 15న రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌ను ధిగ్బంధం చేస్తామని ఈ కార్యక్రమానకి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అప్పుడే మన హక్కులను సాధించు కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంద రాజు, జిల్లా కోకన్వీనర్ గంగారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

